సాక్షి 24|7

శ్రీకాకుళం

శుక్రవారం 5-1-2018

లెక్కల్లో పిడుగులు

- సాక్షి మ్యాథ్స్–బీ స్టేట్ లెవల్ ఫైనల్స్ పరీక్షకు జిల్లా నుంచి నలుగురు ఎంపిక
- ట్వింకిల్ కిడ్స్ నుంచి ముగ్గురు, శార్వాణీ నుంచి ఒకరు
- రేపు హైదరాబాద్‌లో ఫైనల్ పోటీలు

16లో▸



నివగాం.. గరం గరం!

- జన్మభూమి గ్రామసభలో అధికారుల నిలదీత
- సరుకులు ఇవ్వడం లేదంటూ రేషన్ కార్డుకు నిప్పు

7లో▸

అరెస్టులు అప్రజాస్వామికం



- బెంతో ఒడియా నాయకుల అరెస్టును ఖండించిన వైఎస్సార్ సీపీ నేతలు

11లో▸

నిరాశే మిగిలింది

- ముఖ్యమంత్రి ప్రసంగం జరుగుతుండగా వెనుదిరిగిన మహిళలు

పరుగు పెట్టిస్తా!

- ఈ ఏడాది నుంచి జిల్లాను అభివృద్ధి చేస్తా
- ఇచ్ఛాపురం వరకూ వంశధార నీళ్లిస్తా
- వచ్చే ఏడాది మార్చినాటికి ఆఫ్‌షోర్ పూర్తి
- భావనపాడు పోర్టు ప్రతిపాదనపై సమీక్షించా
- ఉద్దానంలో సమీకృత తాగునీటి పథకానికి శ్రీకారం
- 'జన్మభూమి–మా ఊరు' కార్యక్రమంలో చంద్రబాబు

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం:

ఈ ఏడాది నుంచి జిల్లాను అభివృద్ధిలో పరుగుపెట్టిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా శ్రీకాకుళం జిల్లావారే కనిపిస్తున్నారని, ఇకపై పొరుగు జిల్లాలవారే ఇక్కడకు వలస వచ్చేలా చేస్తానని చెప్పారు. ఇచ్ఛాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం మధ్యాహ్నం నిర్వహించిన 'జన్మభూమి–మా ఊరు' కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. తొలుత విశాఖపట్నం విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో చేరుకున్న చంద్రబాబు అక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఇచ్ఛాపురంలోని జ్ఞానభారతి స్కూల్ మైదానంలోని హెలిప్యాడ్‌కు మధ్యాహ్నం 2 గంటలకు వచ్చారు. అక్కడి నుంచి రోడ్డు షో నిర్వహిస్తూ వేదిక వద్దకు చేరుకున్నారు. మంత్రులు, జిల్లా కలెక్టరు కె.ధనంజయరెడ్డి స్వాగతం పలికారు. అక్కడ డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వంశధార నిర్వాసితుల 19 గ్రామాలను ఖాళీ చేయించడంలో విజయవంతమయ్యామని చెప్పారు. అది జరగకుంటే ఈ జిల్లా అభివృద్ధి ఆగిపోతుందేమోనని భయపడ్డానన్నారు. కానీ భూసేకరణ, పరిహారం, పునరావాసం ప్రక్రియలో సహకరిస్తున్న రైతులను అభినందిస్తున్నానన్నారు. వంశధార ప్రాజెక్టు పూర్తయితే ఇచ్ఛాపురం వరకూ నీరు అందుతుందని చెప్పారు. వచ్చే ఏడాది మార్చిలోగా వంశధార–నాగావళి అనుసంధానం పూర్తి అవుతుందన్నారు. మహేంద్ర తనయపై ఆఫ్‌షోర్ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.466 కోట్లకు అనుమతి ఇచ్చామని ప్రస్తావించారు. ఈ రబీలో 63 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చామన్నారు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. 50 శాతం రాయితీతో రూ.7 కోట్ల వ్యయంతో విత్తనాలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. వ్యవసాయ యాంత్రీకరణకు రూ.30 కోట్లు కేటాయించినట్లు చెప్పారు.



ఇచ్ఛాపురం సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

హామీల పునరుద్ఘాటన...

త్వరలోనే భావనపాడు పోర్టు పనులు ప్రారంభించడం కోసం ఇటీవలే తాను సమీక్ష చేసినట్లు సీఎం వెల్లడించారు. దీనిపై దృష్టి పెడతానన్నారు. కళింగపట్నంలో కూడా జెట్టీ నిర్మిస్తామని, క్లబ్ మహేంద్ర రిసార్టులు వస్తున్నాయని

– మిగతా 2లో▸

విద్యార్థులతో ఆటలు!

విద్యార్థులతో సర్కార్ ఆటలాడుతోంది. ప్రభుత్వ కార్యక్రమాల్లో విద్యార్థులు అధికారికంగా పాల్గొనేలా చేయడాన్ని చూసి జనం ముక్కున వేలేసుకుంటున్నారు. తాజాగా జరుగుతున్న జన్మభూమి కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన లేకపోవడంతో ఇంటర్, పాఠశాల విద్యార్థులను తరలించి సభా ప్రాంగణాలను నింపుతుండడంపై సర్వత్రా ఆక్షేపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా సాక్షాత్తు విద్యాశాఖ ఉన్నతాధికారులే ప్రభుత్వ కార్యక్రమాలకు, జన్మభూమి సభల్లో సాంస్కృతిక కార్యకలాపాల నిర్వహణకు విద్యార్థులను వినియోగించాలని ఆదేశాలు జారీ చేయటం విమర్శలకు తావిస్తోంది.



పాలకొండ 3వ వార్డు జన్మభూమిలో నృత్యాలు చేస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

- జన్మభూమి సభలకు విద్యార్థుల తరలింపు
- గతంలో సర్వేక్షణ్ సర్వే పేరిట ఇంటింటికీ పంపిన వైనం
- సిలబస్ పూర్తికాలేదంటూ ఓ పక్క ప్రత్యేక తరగతులు
- ప్రజాప్రతినిధులు, అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు
- శ్రీకాకుళంలో సినిమా కోసం వసూళ్లపైనా ఆక్షేపణలు

శ్రీకాకుళం/పాలకొండ రూరల్:

శ్రద్ధగా చదువుకోవాల్సిన సరస్వతీ పుత్రులు ప్రభుత్వ కార్యక్రమాల్లో నిమగ్నం కావాల్సిన దుస్థితి నెలకొంది.

దీంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లోని తొమ్మిదో తరగతి విద్యార్థులను సర్వేక్షణ్ పేరిట..ఇంటింటికీ మరుగుదొడ్లపై సర్వే కోసం బోధనకు దూరం చేసి అధికారులు తిప్పారు. దీనిపైనా విమర్శలు వినిపించినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమికి కూడా ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులను తరలించడంపై ప్రజలు

– మిగతా 2లో▸

శ్రీకాకుళం | శుక్రవారం | జనవరి | 5 | 2018 సాక్షి

జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తదితరులు



పరుగు పెట్టిస్తా!

▶మొదటిపేజీ తరువాయి

చెప్పారు. ట్రిపుల్ ఐటీ తరగతులు త్వరలోనే శ్రీకాకుళంలో ప్రారంభిస్తామవుతాయన్నారు. శ్రీకాకుళం నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామన్నారు. అవుటర్ రింగ్‌రోడ్డు పనులూ ప్రారంభమవుతాయని చెప్పారు. ఉద్దానంలోని కిడ్నీ రోగులకు రూ.2500 పింఛను ఇస్తున్నామన్నారు. ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో సమీకృత తాగునీటి పథకానికి శ్రీకాకుళం చుడతామని హామీ ఇచ్చారు. అరసవల్లి దేవాలయ అభివృద్ధికి ప్రణాళిక అమలు చేస్తామని వెలడించారు. నెలజీతంలా పింఛను అందిస్తున్నామని, ఇబ్బందుల్లో ఉన్నవారికి రెండో పింఛను కూడా ఇచ్చే ఆలోచన ఉందని సీఎం చెప్పారు.

సమాచారం ఇవ్వండి

పరిశ్రమల నుంచి రాత్రిపూట వాయువులు విడిచిపెటకుండా ఆయా పారిశ్రామికవేత్తలతో మాట్లాడతానని చంద్రబాబు హామీ ఇచ్చారు. అన్ని గ్రామాలకు రేటింగ్‌లు, గ్రేడింగ్‌లు ఇస్తున్నట్లు చెప్పారు. నోడల్ అధికారులకు గ్రేడింగ్ ఇస్తున్నామన్నారు. గ్రామాల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు, సాధికార మిత్రలు, జన్మభూమి కమిటీలు పాటుపడాలని కోరారు. గ్రామాల్లో పనులు ఏవిధంగా జరుగుతున్నాయనేదీ ఐవీఆర్‌ఎస్ ద్వారా 15 లక్షల ఫోన్‌కాల్స్ వెళ్తున్నాయని, ప్రజలు జరిగింది జరిగినట్లు చెప్పాలన్నారు.

ప్రథమ పౌరురాలు లేకుండానే...

ఇచ్ఛాపురం ప్రథమ పౌరురాలైన మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మికి ఆహ్వానం లేకుండానే ఈ గ్రామసభ కార్యక్రమం నిర్వహించడంపై అసంతృప్తి వ్యక్తమైంది. ఇచ్ఛాపురంలో సమస్యలను స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్ వేదికపై ప్రస్తావించారు. కోకోనట్ పార్కు, కోల్డ్‌స్టోరేజీ, వంతెన సహా రూ.40 కోట్ల పనులు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా సీఎం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పితాని సత్యనారాయణ, జిల్లాకు చెందిన మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కిమిడి కళావెంకటరావు, ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, జెడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీషలతో పాటు అధికారులు డీఐజీ సీహెచ్ శ్రీకాంత్, ఎస్పీ డాక్టర్ సీఎం త్రివిక్రమవర్మ, జాయింట్ కలెక్టరు కేవీఎన్ చక్రధర బాబు, డీఎంహెచ్‌వో సనపల తిరుపతిరావు పాల్గొన్నారు.

జన్మభూమి సభా.. రాజకీయ వేదికా?

- తనను ఆహ్వానించకుండా సమావేశమా?
- మున్సిపల్ చైర్‌పర్సన్ రాజలక్ష్మి సూటి ప్రశ్న



ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న కార్యక్రమం జన్మభూమి సభా? లేక రాజకీయ వేదికా? అని స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి ప్రశ్నించారు. ఆమె గురువారం రాత్రి స్థానిక విలేకర్లతో మాట్లాడారు. మున్సిపాలిటీలో ప్రథమ పౌరురాలినైన తనను ఆహ్వానించకుండా మున్సిపాలిటీ పరిధిలో జన్మభూమి- మా ఊరు గ్రామసభను నిర్వహించడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారనేది స్పష్టమవుతోందని మండిపడ్డారు. జన్మభూమి సభ అంటూ ప్రజల సొమ్ము రూ. 4 కోట్లు ఖర్చు వెచ్చించి, వారికిష్టమొచ్చిన రీతిలో సభ నిర్వహించడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎన్నికల ముందు పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలనే ఇంతవరకు నెరవేర్చని ముఖ్యమంత్రి ఇప్పుడు తాజాగా ఈ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.40 కోట్లు ఇస్తున్నట్లు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ముఖ్యంగా మహిళలను సభకు తరలించేందుకు రూ. 4 వేలు చొప్పున చంద్రన్న పసుపు కుంకుమ డబ్బులు ఇస్తామని చెప్పారని, రానివారికి ఆ డబ్బులు వేయమని బ్లాక్‌మెయిల్ చేశారని చైర్‌పర్సన్ విమర్శించారు.

సీఎం సభకు తరలిన బస్సులు

- ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు

శ్రీకాకుళం అర్బన్: ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్ఛాపురంలో గురువారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ప్రజలను తరలించేందుకు 250 ఆర్టీసీ బస్సులను అధికారులు వినియోగించారు. దీంతో బస్సుల్లేక ప్రయాణికులు అవస్థలు ఎదుర్కొన్నారు. ముఖ్యమంత్రి సభ కోసం శ్రీకాకుళం ఒకటో డిపో నుంచి 35 బస్సులు, రెండవ డిపో నుంచి 30 , టెక్కలి డిపో నుంచి 23, పాలకొండ నుంచి 22, పలాస నుంచి 40 బస్సులను కేటాయించారు. ఈ బస్సులను బుధవారం అర్ధరాత్రి నుంచే నిలిపివేశారు. గురువారం ఉదయం నుంచి వివిధ మార్గాల్లో టీడీపీ కార్యకర్తలను తరలించేందుకు బస్సులను ఉపయోగించారు. దీంతో ఆయా డిపోల పరిధిలోని రూట్లలో బస్సుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయాయి. సమయానికి రావాల్సిన బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ముందస్తు సమాచారం లేకపోవడంతో సమయానికి బస్సులు రావనే సంగతి తెలియక చాలామంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల కోసం ఎదురుచూశారు. చంద్రబాబు సభకు ఆర్టీసీ బస్సులు తరలించారనే సమాచారాన్ని కొంతమంది ప్రయాణికులు ముందుగానే తెలుసుకోవడంతో ప్రవేటు వాహనాలను ఆశ్రయించారు.

బస్సులు వెలవెల

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి హాజరయ్యే సభను విజయవంతం చేసేందుకు టీడీపీ నాయకులు బస్సులను ఆయా డిపోల నుంచి వినియోగించారు. అయితే జనసమీకరణలో భాగంగా ఆయా ప్రాంతాలనుంచి ప్రజలను బస్సుల్లో తరలించేందుకు నిలిపి ఉంచగా వాటిల్లో ఎక్కేందుకు ప్రజలు పెద్దగా సుముఖత చూపలేదు. దీంతో చాలా బస్సులు ఖాళీగానే దర్శనమిచ్చాయి. కేవలం ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేసేందుకే ఇటువంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేస్తోందని చాలామంది చెప్పుకున్నారు.

విద్యార్థులతో ఆటలు!

▶మొదటిపేజీ తరువాయి

మండిపడుతున్నారు.

ఇది పరీక్షా కాలం ...

విద్యార్థులకు పదో తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు అత్యంత కీలకమైన సమయం. ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ఈ సమయంలోనే కష్టపడి చదవాలి. అటువంటి కీలక సమయాలను ప్రభుత్వం తమ స్వార్థం కోసం విద్యార్థులను వినియోగించుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. మార్చి నెలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు జరగనున్నాయి. ఇంటర్ విద్యార్థులకు ఫిబ్రవరి నెల నుంచే ప్రాక్టికల్ ప్రారంభం కానున్నాయి. ఉత్తమ ఫలితాల సాధనకు, సిలబస్ పూర్తి కాలేదన్న కారణంగా గడిచిన రెండు నెలలుగా ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్న విషయం కూడా అందరికీ తెలిసిందే. ఒక పక్క ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూనే మరోపక్క విలువైన బోధనా సమయాన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు వినియోగించడంపై సర్వత్రా ఆక్షేపణలు వినిపిస్తున్నాయి.

ప్రభుత్వ విద్యార్థులకు...

ప్రస్తుతం జిల్లాలో 43 ప్రభుత్వ ఇంటర్ కళాశాల్లో విద్యార్థులు ఈ నెల 18 నుండి ప్రీ ఫైనలియర్ పరీక్షలు రాసేందుకు పాఠ్యాంశాల పునశ్చరణ జరుగుతున్నాయి. దాదాపు 25 వేల మంది పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఇలాంటి పరిస్థితిలో గత ఏడాది డిసెంబర్ 27న ఇంటర్ బోర్డు కమిషనర్ బి.ఉదయలక్ష్మి పేరిట జన్మభూమి కార్యక్రమాలకు విద్యార్థులను పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో చేసేది లేక పిలలను గ్రామ సభలకు పంపిస్తున్నారు. వీరితోనే జన్మభూమి ప్రతిజ్ఞ, ప్రచార కార్యక్రమాలు, సభకు వచ్చేవారికి వినోదం కోసం నృత్యాలు చేయిస్తున్నారు. అలాగే జిల్లాలో మూడువేల వరకు ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులను సైతం జన్మభూమిలో పాల్గొనేలా చూడాలని రాష్ట్రస్థాయి నుంచి ఆదేశాలు రావడడంతో పాఠశాల పరిధిలో జన్మభూమి కార్యక్రమం జరిగితే అక్కడికి విద్యార్థులను తరలిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో వీరితో ఏర్పాట్ల కోసం పనులను సైతం చేయిస్తున్నారు.

జన్మభూమి కోసం సడలింపు

ఈ నెల 11 వరకు జరగనున్న జన్మభూమి కార్యక్రమాల కోసం ఇంటర్ విద్యార్థులకు జనవరి 18 నుంచి జరగాల్సిన ప్రీ ఫైనలియర్ పరీక్షలను ఈ నెల 22కు మార్చారు. అలాగే విద్యా సంవత్సర క్యాలెండర్ ప్రకారం జనవరి 10వ తేదీ నుంచి సంక్రాంతి సెలవులు ప్రారంభం కావాల్సి ఉండగా దాన్ని జనవరి 11కు మార్చారు. అయితే ఇంటర్ వారికి 22 నుంచి పరీక్షలు ప్రారంభిద్దామంటే ఈనెల 26న గణతంత్ర దినోత్సవం, 27న పర్యావరణ విద్యపై పరీక్ష, 28 ఆదివారం, 29 మానవతా విలువలపై పరీక్ష కావటంతో ప్రీ ఫైనల్ పరీక్షలు సక్రమంగా నిర్వహించేందుకు అవకాశం లేకుండాపోయింది. అలాగే పరీక్ష నిర్వహించినా పేపర్లు దిద్దుబాటు జరిపేందుకు సమయం లేకపోవడంతో విద్యార్థి సామర్థ్యం గుర్తించే పరిస్థితి ఉండదు. పదో తరగతి విద్యార్థులకు ఇప్పటికే పేపర్ లీక్ పేరిట సమ్మేటివ్-1 పరీక్షను రద్దు చేయగా, త్వరలో జరగాల్సిన మిగిలిన పరీక్షలను కూడా సవ్యంగా జరగకుండా ఉండేటట్లు ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్ణయాలు తీసుకోవడాన్ని పలువురు తప్పుబడుతున్నారు.

నగరంలో సినిమా పేరిట వసూళ్లు



గురువారం స్వచ్ఛభారత్ ర్యాలీలో పాలకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

గ్రామాల్లో, మున్సిపాలిటీలతోపాటు శ్రీకాకుళం నగరంలో కూడా జన్మభూమి, సర్వే కష్టాలు ప్రభుత్వ విద్యా సంస్థల విద్యార్థులకు తప్పకపోగా వారి నుంచి సినిమా పేరిట వసూళ్లు చేయడం కూడా విమర్శలకు తావిస్తోంది. నగరంలోని పలు ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గురువారం ఆదిత్య సినిమాను చూపించేందుకు తీసుకువెళ్లారు. ఇందుకుగాను ఒక్కో విద్యార్థి నుంచి రూ. 20లను వసూలు చేశారు. దీన్ని చాలామంది తప్పుబడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులే చదువుతుంటారని, ఇందులో 40 శాతం మంది సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు ఉంటారని, అటువంటి వారిపై ఉపాధ్యాయులు ఒత్తిడి తేవడం వలన తల్లిదండ్రులు ఆ మొత్తాలను విద్యార్థులకు ఇవ్వాల్సి వచ్చిందని పలువురు చెబుతున్నారు. పాఠశాల పనిదినంలో సినిమాకు తీసుకువెళ్లడాన్ని ఆక్షేపిస్తున్నారు. దీని వెనుక ఓ కార్పొరేట్ పాఠశాల హస్తం ఉందని, వారి ఒత్తిడి మేరకే వసూళ్లు సాగించారని అంటున్నారు. ఇక మీదటైనా ఇటువంటి విధానాలకు ప్రభుత్వం స్వస్తి చెప్పకుంటే విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ఆందోళన చేపట్టాల్సి ఉంటుందని విద్యార్థి సంఘ నేతలు హెచ్చరిస్తున్నారు.

నిర్వీర్యం చేస్తున్నారు



ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. పరీక్ష సమయాలను సడలించి విద్యార్థులను జన్మభూమి సభలకు వినియోగించటం అన్యాయం. ప్రైవేటు విద్యార్థులకు మినహాయింపు ఎందుకు? ఇది పరీక్షాకాలమని తెలిసి ఇలా చేయటం ఎవరి లాభం కోసమో అర్థం కావడం లేదు. ఇలా అయితే పిల్లల భవి ష్యత్ ఏమౌతుంది. తక్షణమే ఈ చర్యలను విరమించాలి.

– **లోలుగు విశ్వేశ్వరరావు, యువజన విభాగం ప్రతినిధి.**

కార్యకర్తల్లా వినియోగిస్తారా?



విద్యార్థుల సమస్యలు పరిష్కరించమంటే రోడ్డు ఎక్కుతారా అని ప్రశ్నించిన చంద్రబాబే ఇప్పుడు తన జన్మభూమి ప్రచారం కోసం విద్యార్థులను రోడ్డెక్కించడం ఎంతవరకూ సమంజసం. పరీక్షాకాలమని తెలిసినా విద్యార్థులతో చిందులేయిస్తారా? ఇదేమి న్యాయం. మరి ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను వినియోగించరేం.

– **ఎం.కనకారావు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి**

గిరిజనాభివృద్ధిపై ఐటీడీఏ నిర్లక్ష్యం

- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి శాంతి

మెళియాపుట్టి: గిరిజన గ్రామాల అభివృద్ధిపై ఐటీడీఏ నిర్లక్ష్యం వహిస్తుందని, ఫలితంగా సంక్షేమ ఫలాలు గిరిజనులకు అందకుండా పోతున్నాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి శాంతి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మారుమూల ప్రాంతంలోని గిరిజన పంచాయతీ భరణికోటతో పాటు కొలిగాం, కాటమవీధి, సంపాపురం గ్రామాలను సందర్శించారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాల పథకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంను చేయాలని కోరారు. పంచాయతీ పరిధిలోని భరణికోట కాలనీ, భరణికోట, బాలేరు, మర, బావణాపురం గ్రామాలను సందర్శించి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఆమెతో పాటు పార్టీ మండల కన్వీనర్ పాడి అప్పారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అలికాన మాధవరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు, జెడ్పీటీసీ ప్రతినిది బమ్మిడి ఖగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు బైపోతు భాస్కరరావు, ఎస్.సుభాష్, నాయకులు శ్రీకర్ణ, డి.బాలరాజు, ఇ.దుర్యోధనరావు, జనార్దన, మల్లేసు, షణ్ముఖరావు, గంగాధర్, మోహనరావు, బి.రామయ్య, ఎస్.వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.



రాళ్లుతేలిన భరణికోట రహదారిలో నడిచి వెళ్తున్న రెడ్డి శాంతి

బొంతుపేటలో విషాదం


ఘటనా స్థలంలో దివ్యాంగుడు గోవింద మృతదేహం

- విద్యుదాఘాతానికి గురై దివ్యాంగుడు మృతి
- బహిర్భూమికి వెళ్లిన సమయంలో ఘటన
- రెండేళ్ల వ్యవధిలో ప్రాణాలు కోల్పోయిన అన్నదమ్ములు
- కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తల్లి


రోదిస్తున్న మృతుని తల్లి తవిటమ్మ, కుటుంబ సభ్యులు

లావేరు: బొంతుపేట గ్రామంలో గురువారం ఉదయం విద్యుదాఘాతానికి గురై అదే గ్రామానికి చెందిన బొంతు గోవింద(52) అనే దివ్యాంగుడు మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దివ్యాంగుడు బొంతు గోవింద గురువారం తెల్లవారుజామున బొంతుపేట గ్రామంలోని పోలాల్లోకి బహిర్భూమికి వెళ్లాడు. అయితే అప్పటికే బొంతుపేట గ్రామంలోని గ్రానైట్ పరిశ్రమకు వస్తున్న హెచ్‌టీ విద్యుత్ వైర్లు తెగిపడి ఉన్నాయి. తెల్లవారుజాము కావడంతో తెగిపడి ఉన్న విద్యుత్ వైర్లను దివ్యాంగుడు గమనించలేకపోవడంతో వాటిపై కాలు వేయడం వల్ల విద్యుదాఘాతానికి గురై సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ఉదయం పొలం వైపు వెళ్లిన బొంతుపేట గ్రామస్తులు కొందరు మృతి చెంది ఉన్న గోవిందను గుర్తించి విషయాన్ని గ్రామంలోని అతని తల్లి, కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ప్రమాద విషయాన్ని మృతుడు కుటుంబ సభ్యులు లావేరు పోలీస్ స్టేషన్‌కు తెలియజేయడంతో వారు వచ్చి మృతదేహాన్ని పరిశీలించి ప్రమాదవివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళంలోని రిమ్స్ ఆస్పత్రికి తరలించారు.

వైఎస్సార్ సీపీ నాయకులు పరామర్శ

ప్రమాదవార్త తెలిసిన వెంటనే వైఎస్సార్ సీపీ నాయకులు, రణస్థలం ఎఫ్‌ఎస్‌సీఎస్ అధ్యక్షుడు బొంతు సూర్యనారాయణ, శిగురుకొత్తపల్లి సర్పంచ్ మీసాల రామినాయుడు, నాయకులు బొంతు దామోదరరావు, మీసాల రమణతో పాటు పలువురు ప్రమాద సంఘటనా స్థలానికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు. ప్రమాదం పట్ల వారంతా విచారం వ్యక్తం చేశారు.

రెండేళ్ల వ్యవధిలో ప్రమాదాల్లోనే ఇద్దరు అన్నదమ్ములూ మృతి

రెండేళ్ల వ్యవధిలోనే ప్రమాదాల్లోనే ఇద్దరు అన్నదమ్ములూ మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం అలుముకుంది. 2015వ సంవత్సరంలో గోదావరి పుష్కరాలకు వెళుతుండగా లారీ ఢీకొనడంతో బొంతుపేట గ్రామానికి చెందిన బొంతు శ్రీనివాసరావు మృతి చెందాడు. ఇప్పుడు అతని అన్న బొంతు గోవింద విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. వరుసగా రెండేళ్ల వ్యవధిలో ఒకే కుటుంబంలో ఇద్దరు అన్నదమ్ములూ మృతి చెందడంతో ఆ విషయాన్ని తలచుకొని మృతుడు తల్లి తవిటమ్మ కన్నీరుమున్నీరుగా విలపించారు. మా కుటుంబం ఏ పాపం చేసిందని భగవంతుడు మాకు ఇలా చేస్తున్నాడని తల్లి, కుటుంబ సభ్యులు బోరున విలపించారు. నాకు వృద్ధాప్యంలో చూసుకోవల్సిన కొడుకులు ఇలా ప్రమాదాల్లో చనిపోయారని, నాకు ఇక దిక్కెవరు అంటూ మృతుడు తల్లి రోదించిన తీరు అందరిని కంటతడి పెట్టించింది.

లారీ ఢీకొని ఆటో బోల్తా

- ఒకరి మృతి
- 10 మందికి గాయాలు


ప్రమాదస్థలంలో బోల్తాపడిన ఆటో, పక్కనే చెరుకు లారీ


గాయాలపాలైన కల్యాణి


గాయపడిన నారాయణరావు, వై.సింహాచలం

రాజాం సిటీ: స్థానిక శ్రీకాకుళం రోడ్డులో గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, 10 మంది గాయాలపాలయ్యారు. సంతకవిటి మండలం మిర్తివలస గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు రాజాం నగరపంచాయతీ పరిధి పొనుగుటివలసలో వరిచేను నూర్పిడి పనులు వచ్చారు. గురువారం సాయంత్రం పనులు ముగిసిన అనంతరం ఆటోలో ఇంటికి తిరుగుముఖంపట్టారు. వీరంతా పాలఖండ్యాం మీదుగా వెళ్లేందుకు ఆటో ఎక్కారు. పట్టణంలో హీరోహోండా షోరూం వద్దకు ఆటో రాగానే శ్రీకాకుళం వైపు నుంచి వస్తున్న చెరుకు లారీ ఢీకొంది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న కూలీ పాండ్రంకి అప్పలనాయుడు మృతి చెందగా, మిగితా కూలీలు రాజాపు అప్పలనాయుడు, లావేటి పార్వతి, గేదెల కల్యాణి, ఎరగాడ సింహాచలం, కె.లక్ష్మి, ఎ.నారాయణరావు, జి.చిన్నంనాయుడు, పి.తవిటమ్మ, డి.మంగమ్మ, ఆర్.మంగమ్మ గాయాలపాలయ్యారు. వీరిని 108లో స్థానికులు రాజాం సామాజిక ఆస్పత్రికి తరలించగా వైద్యులు చికిత్సనందించారు. లావేటి పార్వతి పరిస్థితి విషమంగా ఉండడంతో శ్రీకాకుళంలోని కిమ్స్‌కు రిఫర్ చేశారు. అలాగే రాజాపు అప్పలనాయుడు, పాండ్రంకి అప్పలనాయుడును రాజాం కేర్ ఆస్పత్రికి తరలించారు. అయితే పాండ్రంకి అప్పలనాయుడు(45) పరిస్థితి విషమించడంతో విజయనగరం రిఫర్ చేశారు. వైద్యుల సూచన మేరకు అప్పలనాయుడును విజయనగరం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఇతడికి భార్య లక్ష్మితో పాటు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. అప్పలనాయుడు మృతితో మిర్తివలసలో విషాదఛాయలు అలుముకున్నాయి. అయితే లారీకి లైట్లు లేకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగినట్టు పలువురు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు ఆరాతీశారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.


అప్పలనాయుడు మృతదేహం

2,600 లీటర్ల బెల్లం ఊటల ధ్వంసం


బెల్లం ఊటలు, సారాను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ అధికారులు

సీతంపేట: మూలవంగర సమీపంలో నాటు సారా తయారీకి సిద్ధం చేసిన 2,600 లీటర్ల పులిసిన బెల్లం ఊటలను ఎక్సైజ్ శాఖాధికారులు ధ్వంసం చేశారు. అలాగే 70 లీటర్ల సారాను సీజ్ చేశారు. గురువారం ఈ దాడులు జరిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ శ్రీనివాసరావు, రమణమూర్తి, రవి కిరణ్, టీవీఆర్ మూర్తి, ఎస్ఐ జనార్దన్, కుమార్ తదితరులు ఈ దాడుల్లో పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ఫ్లెక్సీల చింపివేత

- పోలీసులకు ఫిర్యాదు చేసిన కార్యాలయ సిబ్బంది


ఫిర్యాదు చేస్తున్న కార్యాలయ సిబ్బంది


వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యాలయం ఆవరణలో చింపివేసిన ఫ్లెక్సీ

టెక్కలి: డివిజన్ కేంద్రమైన టెక్కలిలో పాత జాతీయ రహదారిలో వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యాలయం ఆవరణలో ఉన్న పార్టీ ఫ్లెక్సీలను బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చింపివేశారు. ఇది స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఇదే మాదిరిగా గతంలో రెండు దఫాలు ఫ్లెక్సీలను చింపివేశారు. నిత్యం జనాలు రాకపోకలతో రద్దీగా ఉండే ప్రాంతంలోని కార్యాలయం వద్ద పార్టీ ఫ్లెక్సీలు చింపివేయడంపై ఆ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు భగ్గుమంటున్నారు. ఇలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడడం సిగ్గుచేటని భావిస్తున్నారు. ఈ సంఘటనపై వైఎస్సార్ సీపీ కార్యాలయం సిబ్బంది టెక్కలి పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. దీనిపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని కోరారు.

ఎంపీపీకి తప్పిన పెను ప్రమాదం


పూర్తిగా కాలిపోయిన కారు

- 'జన్మభూమి'కి వెళుతుండగా కారుకు మంటలు
- అప్రమత్తమైన డ్రైవర్
- ప్రాణాలతో బయటపడిన ఎంపీపీ దంపతులు


ఎంపీపీ సూరీడమ్మ

జి.సిగడాం: జి.సిగడాం మండల పరిషత్ అధ్యక్షురాలు డొంక సూరీడమ్మ, ఆమె భర్త సవరయ్య పెను ప్రమాదం నుంచి బయటపడ్డారు. వారు వెళుతున్న కారులో ఉన్నఫలంగా మంటలు వచ్చాయి. డ్రైవర్ గమనించడంతో అంతా కారు దిగిపోయి ప్రాణాలు కాపాడుకున్నారు. వివరాలు ఇలావున్నాయి. బాధితుల కథనం ప్రకారం... మండలంలో దేవరవలసలో గురువారం జరిగిన జన్మభూమి–మాఊరు సభలో వీరు పాల్గొన్నారు. అక్కడ నుంచి సేతుభీమవరం గ్రామసభకు వెళుతున్న సమయంలో చంద్రయ్యపేట–దేవరవలస మార్గమధ్యలో కారుకు ఒకేసారి మంటలు రావడంతో డ్రైవర్ గమనించాడు. వెంటనే కారు నిలిపివేశాడు. ఎంపీపీ డొంక సూరీడమ్మ, ఆమె భర్త సవరయ్యతో పాటు డ్రైవర్ కిందకు దిగిపోవడంతో ముగ్గురూ ప్రాణాలతో బయటపడ్డారు. అయితే కారు మొత్తం మంటలు వ్యాపించడంతో పూర్తిగా కాలిపోయింది. సమాచారం తెలుసుకున్న వైఎస్ ఎంపీపీ ప్రతినిధి బాలబొమ్మ వెంకటేశ్, బగాది అప్పలనాయుడు, మానం సత్యారావు, తహసీల్దార్ టి.నరసయ్య, ఈఓఆర్‌డీ కూన భాస్కరమూర్తి జి.త్రినాథ్ సంఘనా స్థలానికి వెళ్లారు. ముగ్గురికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

భవిష్యం

మేషం: పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

వృషభం: మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.



మిథునం: సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

కర్కాటకం: ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకనే సాగుతాయి.

సింహం: ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

కన్య: రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

తుల: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

ధనుస్సు: పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

మకరం: దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

మీనం: యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యావకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

శ్రీకాకుళంలోని ముఖ్యమైన హోటళ్ల ఫోన్ నంబర్లు

వరం రెసిడెన్సీ	9703153777	శ్రీరామా టిఫిన్ పార్లర్	9246636959
హోటల్ బ్లూఎర్త్	9396900009	ఆదిత్య టిఫిన్ పార్లర్	9705471434
హోటల్ గ్రాండ్	9666369141	శివజ్యోతి మెస్	9440706706
హోటల్ నాగావళి	9849589439	హోటల్ న్యూ సన్‌రైజ్	9059091421
హోటల్ అమరావతి	9848480334	హోటల్ స్టార్ ఆల్ఫా	9490608181
హోటల్ సత్య	9390610747	సంధ్యామెస్	9494610826
హోటల్ ఎస్‌వీడీ	9440195442	తేజా టిఫిన్ పార్లర్	9441779998
న్యూరిలాక్స్ ఇన్	9440105589	బాలాజీ మెస్	9966680798
శ్రీ సత్యరామ్ పార్లర్	9441798880	శ్రీరామాహోమ్లీ మెస్	9292009491
అభిరుచి టిఫిన్స్	9440441999	రమ్య టిఫిన్‌పార్లర్	9849510371
శ్రీసాయి తేజ టిఫిన్‌పార్లర్	8801111435	శ్రీవెంకటసాయి టిఫిన్స్	9059702772
జేఎంఆర్ రెస్టారెంట్	9885462966	హోటల్ ఆర్యాభవన్	9391121355

శ్రీకాకుళంలో డిగ్రీ కళాశాలలు

ప్రభుత్వమెన్స్	222383
ప్రభుత్వ ఉమెన్స్	223177
గాయిత్రి	241404
శారద	222027
ఆదిత్య	221026
హెచ్‌పీఎన్	221135
విద్యాధరి	221478
సన్	9292358870
చైతన్య	223467
అభ్యుదయ	220654
ఎస్ఎస్ఆర్	227235
శివాని	229332,
ప్రతిభ	228209,

అంబులెన్స్‌ల ఫోన్ నంబర్లు

రిమ్స్‌లో అంబులెన్స్ డ్రైవర్లు

శ్రీనివాస్, రిమ్స్ రెగ్యులర్ ఉద్యోగి	9848433086
ఎం అప్పారావు, రిమ్స్ రెగ్యులర్ ఉద్యోగి	9391210702
జె కృష్ణారావు, ట్రామాకేర్ ఉద్యోగి, రిమ్స్	9441017365
పి వైకుంఠరావు, ట్రామాకేర్ ఉద్యోగి, రిమ్స్	9704558397

ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లు (శ్రీకాకుళం)

అప్పలరాజు	9441569470
మురళీ	9989299094
లక్ష్మణ	9951266889
చలపతి	9704505181
ఈకాంవెల్ అంబులెన్స్	08942-224142
రెడ్‌క్రాస్ అంబులెన్స్, శ్రీకాకుళం	08942-226555

తిరుమల సమాచారం



తిరుమలలో గురువారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు

శుక్రవారం ప్రత్యేక సేవ : అభిషేకం

ఆదిత్యుని సమాచారం



- అరసవల్లి శ్రీసూర్యనారాయణస్వామికి శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు సుప్రభాతసేవ. అనంతరం ఉషఃకాలార్చన, మంత్రపుష్పం, బాలభోగం, నిత్యపూజలు.
- 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం, నిత్యప్రసాదం పంపిణీ. • 7 నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు సూర్యనమస్కారాల సేవ. • 9 గంటల వరకు నవగ్రహ మండపంలో శుక్రుడికి ప్రత్యేక పూజలు. • మధ్యాహ్నం 12 గంటలకు నిత్యాన్నదానం. • 2 నుంచి 3.30 గంటల వరకు స్వామి వారి పవళింపుసేవ. • సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు స్వామివారి పరివార దేవతలైన దుర్గా మహాలక్ష్మి అమ్మవారికి, భువనేశ్వరీదేవికి కుంకుమ పూజ, శ్రీచక్రార్చన.
- 6 గంటలకు మంత్రపుష్పం, మంగళహారతి.
- రాత్రి 7.30 గంటలకు ఏకాంతసేవ.
- 8 గంటలకు పవళింపుసేవ.

శ్రీముఖలింగం సమాచారం



- శ్రీముఖలింగేశ్వరునికి శుక్రవారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాతసేవ, అనంతరం లోక కల్యాణార్థం ఆలయ ధర్మకర్త పర్లాఖిముండి రాజా వారి పేరిట ఏకవారాభిషేకం.
- ఏకాదశి సందర్భంగా విష్ణుమూర్తికి ప్రత్యేక, సహస్రనామాలతో పూజలు • 12:30 గంటలకు రాజావారి అన్నభోగం. • ఒంటిగంట నుంచి రెండు వరకూ కవాటు బంధనం.
- 2 గంటల నుంచి సర్వదర్శనాలు
- సాయంత్రం 5:30 గంటలకు పూజలు, నీరాజనం, మంత్రపుష్పం.
- స్వామి వారికి తిరువీధి ఉత్సవం • అనంతరం స్వామివారికి క్షీరాన్న భోగం.
- రాత్రి 8 గంటలకు పవళింపు సేవ


సింహాచలం సమాచారం



- ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు ఆరాధన • ఉదయం 7 నుంచి దర్శనాలు ప్రారంభం • ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం (దర్శనాలు నిలుపుదల) • మధ్యాహ్నం 12.15 నుంచి 2.30 వరకు దర్శనాలు • మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు విరామం • మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 వరకు దర్శనాలు
- రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన • రాత్రి 8.30 నుంచి 9 వరకు దర్శనాలు

గమనిక : రోజూ ఉదయం సుప్రభాత సేవలో పాల్గొనే భక్తులు రూ.100 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. ఉదయం, రాత్రి జరిగే ఆరాధన సేవల్లో పాల్గొనే భక్తులు రూ.200 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. అంతరాలయంలో అష్టోత్తర పూజలో రూ.200 టికెట్ (కపుల్) తీసుకుని పాల్గొనవచ్చు. ప్రతి గురువారం జరిగే స్వర్ణపుష్పార్చనకు భక్తులు రూ. 1,116 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు.

శ్రీకూర్మం సమాచారం



- శ్రీకూర్మనాథాలయంలో శుక్రవారం ఉదయం 6 గంటలకు సుప్రభాతసేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాతోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం • మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం • రాత్రి 7 గంటలకు నిత్యతిరువారాధన, మంగళాశాసనం • రాత్రి 8 గంటలకు పవళింపుసేవ

బులియన్

విశాఖపట్నం

బంగారం(24క్యా. 10గ్రా.)	30,600–00
బంగారం(22క్యా. 10గ్రా.)	28,050–00
వెండి (కిలో)	39,500–00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)

విశాఖపట్నం	రూ. 395.00
విజయనగరం	రూ. 399.00
శ్రీకాకుళం	రూ. 399.00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹ 100	₹155	₹ 175

శ్రీకాకుళం వాతావరణం

గరిష్ఠం	కనిష్ఠం
28.0°	16.0°

నేడు: సన్నగా మంచు పడుతుంది. గాలులు వీస్తాయి. మధ్యాహ్నం పొడిగా, సాయంత్రం నిర్మలంగా ఉంటుంది. గరిష్ఠం 29డి. కనిష్ఠం: 18డి.

రేపు : తేలికపాటి గాలులు వీయవచ్చు. ఉదయం చల్లగా ఉండవచ్చు. మధ్యాహ్నం పొడిగా, సాయంత్రం నిర్మలంగా ఉండవచ్చు. గరిష్ఠం 30డి. కనిష్ఠం: 17డి.

ఆదివారం: గాలులు వీయవచ్చు. ఉదయం చల్లగా, మధ్యాహ్నం పొడిగా, సాయంత్రం నిర్మలంగా ఉండవచ్చు. గరిష్ఠం: 30డి. కనిష్ఠం : 17డి.

బుల్లితెర

W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	గుడ్ మార్నింగ్
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30	న్యూస్ ఫీచర్
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	న్యూస్ ఫీచర్
మ.02.30	హెల్త్ ప్లస్
సా.04.30	హ్యాపీ జర్నీ
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్



మూవీస్ నౌ
ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్




హెచ్‌బీవో
ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సెడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.01 జింగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్



మా మూవీస్
ఉ.07.00 143- ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు



జీ సినిమా
ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే

రసాభాసగా జన్మభూమి



శ్రీకాకుళం రూరల్: ఏఎంసీ మాజీ చైర్మన్‌ను నిలదీస్తున్న కళ్లేపల్లి గ్రామస్తుడు

- ధాన్యం కొనుగోలుపై అధికారుల నిలదీత
- ప్రశ్నిస్తుండుగా మైక్ కట్‌చేసిన వైనం

శ్రీకాకుళం రూరల్/గార:

జన్మభూమి–మా ఊరు గ్రామసభల్లో మూడో రోజు కూడా నిరసనల పర్వం కొనసాగింది. శ్రీకాకుళం రూరల్ మండలంలోని పెదపాడు, కళ్లేపల్లి, ఖాజీపేట పంచాయతీల్లో గురువారం జన్మభూమి – మా ఊరు గ్రామసభ నిర్వహించారు. కళ్లేపల్లిలో ఏఎంసీ మాజీ చైర్మన్ మూకళ్ల శ్రీను మాట్లాడుతుండగా అదే గ్రామానికి చెందిన జయవెంకట్రాది కలుగజేసుకుని కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యానికి సంబంధించి తన అకౌంట్‌లో డబ్బులు పడలేదని నిలదీశారు. దీనిపై స్పందించి న సదరు టీడీపీ నేత ఆ డబ్బులతో నీకు సంబంధం లేదని మీ నాన్న అకౌంట్‌కే వస్తుందని చెప్పి ఇక్కడి నుంచి వెళ్లిపోవాలంటూ కన్నెర్ర చేశారు. అనంతరం సదరు వ్యక్తి మాట్లాడుతూ సమస్యలు ఉంటే చెప్పుకోవడానికే జన్మభూమి కార్యక్రమమని, అలాంటప్పుడు నిలదీస్తే తప్పేంటని సూటిగా ప్రశ్నించేసరికి అక్కడ ఉన్న మరోవ్యక్తి మైక్ కట్ చేయండ్రా అంటూ ఆదేశించారు.



గార: కొర్లాం గ్రామసభలో ఉపాధి బిల్లులు అందలేదని చెబుతున్న గ్రామస్తులు

దీంతో ఇంటిబాట పట్టిన వెంకట్రాది రశీదు పట్టుకుని మరోసారి గ్రామసభకు వచ్చి అధికారులనే నిలదీశాడు. కేంద్రంలో తరుగు పోనూ మరింత కోత విధిస్తుండటంతో నష్టపోతున్నానని వాపోయాడు. తనకు న్యాయం చేయాలంటూ అధికారులకు విన్నవించాడు. ఈ సందర్భంగా ఏఎంసీ మాజీ చైర్మన్ మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే తమకే తెలియజేయాలని, ప్రతిపక్షానికి చెప్పినా ప్రయోజనం ఉండదని చెప్పడంతో సభకు వచ్చిన వారిలో కొందరు బయటకు వెళ్లిపోయారు.

రాష్ట్రమంతటా ఉపాధి బిల్లుల సమస్య..

గార: రాష్ట్రమంతటా ఇంకుడు గుంతలకు బిల్లులు అందకపోవడం, ఉపాధి బిల్లులు విడుదల కాకపోవడం సమస్య ఉందని జన్మభూమి ప్రత్యేకాధికారి, ఐపీఎస్ అధికారి విక్రాంత్ పాటేల్ అన్నారు. గురువారం కొర్లాంలో జరిగిన జన్మభూమి మా ఊరు గ్రామసభలో ఆయన మాట్లాడారు. ఉపాధి బిల్లుల ఆలస్యం వాస్తవమేనని చెప్పారు. మరుగుదొడ్ల బిల్లులు అందరికీ అందిస్తామని హామీ ఇచ్చారు. సర్పంచ్, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ కన్వీనర్ పీస శ్రీహరిరావు మాట్లాడుతూ ఉపాధి బిల్లులు, కొత్త ఇళ్ల మంజూరు, రైతులకు రుణమాఫీ వంటి సంఘటనలతో ప్రజలంతా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేయగా ప్రత్యేకాధికారి స్పందించారు. ఈ సమాచారాన్ని ఉన్నత స్థాయి బృందానికి నివేదిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి గుండ భాస్కరరావు, ఎంపీడీఓ పక్కి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్యపరీక్షలు చేయించుకుంటున్న ఈఓ శ్యామలాదేవి తదితరులు

అరసవల్లి: అరసవల్లి శ్రీసూర్యనారాయణస్వామి ఆలయ ప్రాంగణం వద్ద మైక్యూర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. షుగర్, బీపీ, ఈసీజీ తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. స్థానికులతో పాటు భక్తులు ఈ సేవలను వినియోగించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్యామలాదేవి, ఆలయ సిబ్బంది చక్రవర్తి, కొండలరావు, ప్రధాన అర్చకుడు ఇప్పిలి శంకరశర్మ, మైక్యూర్ (మణిపాల్) వైద్యుడు ప్రసాద్, సుదర్శిని, రోజా, రామకృష్ణ, మార్కెటింగ్ ఇన్‌చార్జి సంతోష్‌కుమార్, పీఆర్‌ఓ ఎం.కె.శర్మ పాల్గొన్నారు.

పరమాత్ముని వరమే మానవ జన్మ



మాట్లాడుతున్న శ్రీభాష్యం పద్మనాభాచార్యులు

గార: మానవ జన్మ పరమాత్ముని ఇచ్చిన వరమని తిరుప్పావై ప్రవచనకర్త శ్రీభాష్యం పద్మనాభాచార్యులు అన్నారు. 20 రోజులుగా శ్రీకూర్మనాథాలయంలో జరుగుతున్న ప్రవచనాల్లో భాగంగా గురువారం ఆయన ప్రసంగిస్తూ మానవ జన్మ అత్యంత ఉత్కృష్టమైనదన్నారు. మానవునికి అన్ని జ్ఞానాలు ఉన్నాయని, అయితే తన ఆలోచన, సేవ, కరుణ, ప్రేమ, దాతృత్వం, పాదసేవనం, కీర్తనం, శ్రవణం వంటి తొమ్మిది భక్తి మార్గాలతో ఆ దేవదేవున్ని శాసించే శక్తి కలుగుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

18 నుంచి ఉపాధి పనులు



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఓ సత్యమూర్తి

గార: జనవరి 18 నుంచి అన్ని పంచాయతీల్లోనూ ఉపాధి పనులు ప్రారంభం కావాలని ఏపీఓ జె. సత్యమూర్తి టీఏలను ఆదేశించారు. గురువారం గారలోని ఉపాధి కార్యాలయంలో సాంకేతిక సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 2018–19 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా వేతనదారుల బడ్జెట్ అన్ని పంచాయతీల్లోనూ తయారు చేయాలన్నారు. ఈ ఏడాది 500 ఎన్టీఆర్ జలసిరి బోర్లు తవ్వకాలు జరగాలని, దీనికి ఇప్పటి నుంచే కార్యాచరణ తయారుచేయాలన్నారు. ఉపాధి పనుల వివరాలను గుర్తించాలన్నారు. ఉపాధి పనులకు సంబంధించి ఏడు రిజిస్టర్లు వినియోగించాలని సూచించారు. సమావేశంలో జేఈ నారంనాయుడు, టీఏలు పాల్గొన్నారు.

ఇందిరామణికి ఆత్మీయ సత్కారం

శ్రీకాకుళం: నగర పరిధిలోని ఏవీఎన్ఎం ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయిని, సావిత్రీబాయిపూలే రాష్ట్ర ఉత్తమ మహిళా ప్రధానోపాధ్యాయిని అవార్డు గ్రహీత పి.ఇందిరామణిని పీఆర్‌టీయూ పట్టణ శాఖ సన్మానించింది. సీనియర్ ఉపాధ్యాయులు రొక్కం వెంకటేశ్వరరావు, కేఎన్ గుప్తలు ఇందిరామణి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పట్టణశాఖ అధ్యక్షుడు వి.శరత్‌బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఎన్ గుప్త, ప్రధాన కార్యదర్శి డి.వి.ఆర్ పట్నాయక్, కార్యదర్శ ఎం.శ్రీను, జగదీష్, ఎన్.శ్రీను, ఉపాధ్యాయులు జీవరత్నం, సంగమేశ్వరరావు, ఎన్.వి.రమణమూర్తి, యు.త్రినాథరావు, ఆర్.వి.ఆర్ రామదాస్, రామారావు, జి.సూర్యనారాయణ, శిరీష కుసుమ, వెంకటలక్ష్మి, ఉష, కళ్యాణి, వెంకటరత్నం, శోభారాణి, తారాబాయి తదితరులు పాల్గొన్నారు.



ఇందిరామణిని సత్కరిస్తున్న దృశ్యం

మహిళా సమస్యలపై ఉద్యమించాలి

శ్రీకాకుళం: మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్లో గురువారం యూటీఎఫ్ నగరశాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు నిర్వహించారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.వాగ్దేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర స్థాయి సావిత్రిబాయిపూలే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పి.ఇందిరామణిని ఘనంగా సత్కరించారు. సమావేశంలో యూటీఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు కె.రామలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు కాశిన వెంకటేశ్వరరావు, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర, జిల్లా కార్యదర్శులు పి.సూర్యప్రకాశ్, జి.శారద, ఏపీ ఉమెన్ టీచర్స ఫోరం జిల్లా కన్వీనర్ బి.ధనలక్ష్మి, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి హెచ్.అన్నాజీరావు, శ్రీకాకుళం నగరశాఖ నాయకులు శిరీష కుసుమ, రమణికుమారి, మునిసిపల్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గారలో స్వచ్ఛత సేవ ర్యాలీ

గార: మండల కేంద్రం గారలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, బీసీ సంక్షేమ వసతి గృహ విద్యార్థులు గురువారం స్వచ్ఛత సేవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటప్పారావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం విశ్వేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమం వసతులపై ఆరా



వృద్ధులతో మాట్లాడుతున్న శ్యామలాదేవి

శ్రీకాకుళం పాత బస్టాండ్: నగరంలోని ప్రశాంతి వృద్ధాశ్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి గురువారం సందర్శించారు. వృద్ధులకు అందుతున్న సేవలు, వసతి సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం ఏపీ హెచ్‌బీ కాలనీలోని బెహరా మనోవిజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు. మానసిక వికలాంగులకు అందుతున్న సేవలు, వసతులను పరిశీలించారు. పిల్లలకు కంప్యూటర్ తరగతులు, స్పీచ్ థెరపీ శిక్షణ ఇస్తుండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమెతో పాటు నిర్వాహకులు శేఖర్, శ్యామల ఉన్నారు.

చెరుకు వ్యర్థాలతో కంపోస్టు ఎరువు



చెరుకు తోటలో వ్యర్థాలను సేకరిస్తున్న దృశ్యం

పాడి పంట

పాలకొండ రూరల్: ప్రస్తుతం చెరుకు సీజన్ కావడంతో పొలాల్లో ఉన్న చెరుకును కొట్టి ఫ్యాక్టరీలకు తరలించే పనిలో చెరుకు రైతులు నిమగ్నమయ్యారు. చెరుకును కొట్టిన అనంతరం ఆ చెత్తను చాలామంది రైతులు సద్వినియోగం చేసుకోవడం లేదు. అయితే దీనిని ఎరువుగా తయారు చేసుకోవచ్చని పాలకొండ వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు(ఏడీ) బొడ్డేపల్లి రాజ్‌గోపాల్ తెలిపారు. ఈ చెత్తను వృధాగా తగల బెట్టేస్తున్నారని, దీనిని పలు రకాలుగా వినియోగించుకోవచ్చని సూచించారు.

ఐదు టన్నుల దిగుబడి

చెరుకు తోటల్లో సాళ్ల మధ్య పరిచే సేంద్రియ ఎరువుగా ఈ చెత్తను వినియోగిస్తే ఎకరాకు సరాసరిన ఐదు టన్నుల వరకు దిగుబడి పెంచుకోవచ్చని రాజ్‌గోపాల్ వివరించారు. సాళ్ల మధ్యలో చెత్తను ఎకరాకు 1.25 టన్నులు కప్పడం వల్ల భూమి నుంచి తేమ ఆవిరి కాకుండా ఎక్కువ కాలం కాపాడుకోవచ్చన్నారు. కలుపు మొక్కలు పెరగకుండా పీక పురుగు అభివృద్ధి చెందకుండా చేయవచ్చని సూచించారు. చవుడు, పాలచవుడు, భూముల్లో లవణాలు పైకి రాకుండా చేయడంతో పాటు చెరుకు చెత్త నేలలో సేంద్రియ ఎరువుగా మారేందుకు ఎకరాకు 10 కిలోల సూపర్‌ఫాస్పేట్, 8 కిలోల యూరియా, 1.25 కిలోల కుళ్లబెట్టే శిలీంధ్రియాన్ని చెత్తపై జల్లాలని, దీని ద్వారా భూమిలో ఖనిజ లవణాలు, సేంద్రియ ఎరువులు కలిసి చెరుకు పోషణ పెరుగుతుందన్నారు.

ఎరువు తయారీ

చెరుకు చెత్తను సేకరించుకుని మీటరు లేదా రెండు మీటర్లు వెడల్పు, ఆరు మీటర్లు పొడవు గోతును తవ్వి ఈ చెత్తను గోతిలో సమాంతరంగా పరచాలి. దానిపై నీళ్లు జల్లి ఒక కిలో శిలీంధ్రియం, 8 కిలోల యూరియా, 10 కిలోల సూపర్‌పాస్పేట్ ద్రావణాన్ని కలపడంతో పాటు రెండు సెంటీమీటర్ల మందంలో మట్టి కప్పాలి. ఇలా చేస్తే బలవర్ధకమైన కంపోస్టు ఎరువు నాలుగు నెలల్లో తయారవుతుంది. దీనిని ఏ పంటకైనా వాడుకోవచ్చు. ఈ ఎరువుల్లో నత్రజని 0.41శాతం, భాస్వరం 0.16శాతం, పొటాష్ 0.72, కాల్షియం, మెగ్నీషియం, మాంగనీస్, ఇనుము, జింక్ 0.2 నుంచి 0.10 వరకు సమకూరుతాయని పేర్కొన్నారు. రైతులు తమ చెరుకుతోటల్లో ఉన్న వ్యర్థాలను వృధాకానివ్వకుండా కంపోస్టు ఎరువు తయారు చేసుకోవడంతో వ్యర్థాలను సద్వినియోగం చేసుకోవచ్చు.

జాతీయ యువజనోత్సవాలకు బీఆర్‌ఏయూ విద్యార్థులు



వర్సిటీ అధికారులతో జాతీయ యువజనోత్సవాలకు హాజరవుతున్న విద్యార్థులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఢిల్లీ సమీపంలోని నోయిడాలో ఈ నెల 12 నుంచి 19వ తేదీ వరకు జరిగే జాతీయ యువజనోత్సవాలకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు గురువారం పయనమయ్యారు. ఎకనామిక్స్ విద్యార్థి ఎం.జగదీష్ కుమార్, జర్నలిజం విద్యార్థి ఎస్.రాజేష్‌కుమార్, రాజాం జీసీఎస్‌ఆర్ కళాశాల నుంచి ఐ.లక్ష్మి, కె.ప్రవల్లిక, సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఎం.అర్జునరావు ఇందులో ఉన్నారు. వీరికి వర్సిటీ ఎగ్జామినేషన్స్ డీన్ ప్రొఫెసర్ తమ్మినేని కామరాజు, ఎన్‌ఎస్‌ఎస్ జిల్లా సమన్వయ కర్త మురపాక అనురాధ వీరిని అభినందించారు. విద్యార్థులు యూత్ ఫెస్టివల్‌లో ఉత్తమ ప్రదర్శన కనపర్చాలని సూచించారు.

'శివసాగర్' ఆస్తుల వేలం వాయిదా

జలుమూరు: అక్కురాడ శివసాగర్ పేపరు మిల్లు అండ్ కెమికల్ లిమిటెడ్ (బయోగ్రీన్ పేపర్స్ లిమిటెడ్) ఆస్తుల అమ్మకం వేలంపాట మళ్లీ మొదటికొచ్చింది. ఇప్పటికే మూడుసార్లు వేలానికి నోటీసులు జారీచేసినా వేలం నిర్వహించలేదు. నాలుగోసారి గురువారం విజయనగరం శాఖ వాణిజ్య పన్నుల శాఖ అధికారులు సి.హెచ్.సోమశేఖర్, పీవీ ప్రసాద్ బహిరంగ వేలం నిర్వహించినా మధ్యాహ్నం వరకూ ఒక్కరూ రాలేదు. దీంతో అధికారులు నిరాశగా వెనుదిరిగారు. వేలం పాట ఎప్పుడు నిర్వహిస్తామో సంబంధిత యాజమాన్యానికి నోటీసీలు జారీ చేసి తెలియజేస్తామని పేర్కొన్నారు. నరసన్నపేట వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.అనసూయ, సర్వేయర్ కె.చిన్నప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దుల్లో మద్యం అమ్మకాలపై దాడులు

అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ దాస్



మాట్లాడుతున్న అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్

ఇచ్ఛాపురం రూరల్: ఆంధ్రా, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో నాటు సారా అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు విస్తృత తనిఖీలు, దాడులు చేస్తున్నామని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సి.హెచ్.దాస్ తెలిపారు. ఇచ్ఛాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయాన్ని ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ జిల్లాలో ఇచ్ఛాపురం, సోంపేట, మందసా, కంచిలి, టెక్కలి, కొత్తూరు, పాతపట్నం, హిరమండలం, లావేరు, బత్తిలి, భామిని మండలాల్లోని సారా ప్రభావిత గ్రామాల్లో సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక క్యాంపుల ద్వారా దాడులు నిర్వహిస్తున్నామన్నారు. 2017 డిసెంబర్ వరకు 500 నాటుసారా కేసులు నమోదు చేయగా, 260 మందిని అరెస్ట్ చేశామన్నారు. 8,500 బెల్లం ఊటలను ధ్వంసం, అనధికారికంగా మద్యం అమ్ముతున్న 370 బెల్టు షాపులపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. జిల్లాలో నవోదయం పేరిట గ్రామాల్లో నాటుసారా వల్ల కలిగే నష్టాలపై చైతన్య సదస్సులను ఏర్పాటు చేస్తున్నామని, లైసెన్స్ మద్యం షాపుల్లో అధిక ధరలకు విక్రయించినా, బెల్టు షాపులకు విక్రయించినా షాపులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఇచ్ఛాపురం ఎక్సైజ్ సీఐ కె.మల్లికార్జునరావు, ఎస్సై జాన్‌ప్రసాద్ ఉన్నారు.

నేడు కేంద్ర మాజీమంత్రి పురందేశ్వరి రాక

ఎచ్చెర్ల: బీజేపీ రాష్ట్ర నాయకురాలు, కేంద్ర మాజీ మంత్రి పురందేశ్వరి శుక్రవారం మండలంలోని కుచ్చాలకూర్మయ్యపేట గ్రామంలో దేశీఆశ్రమానికి వస్తున్నారని ట్రస్టీ సభ్యులు పప్పల రాధాకృష్ణ, రమేష్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 5వతేదీన మధ్యాహ్నం ఆమె ఆశ్రమానికి వస్తున్నారని భక్తులు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

7న విశ్రాంత పారామిలటరీ ఉద్యోగుల సమావేశం

టెక్కలి: మండల కేంద్రంలోని మదర్ థెరిసా జూనియర్ కళాశాలలో జిల్లాలోని విశ్రాంత పారా మిలటరీ ఉద్యోగుల సమావేశం ఈనెల 7వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఎన్.వి.ప్రసాదరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి జరగనున్న ఈ సమావేశానికి జాతీయస్థాయి సంఘం నాయకులు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని విశ్రాంత పారా మిలటరీ ఉద్యోగులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు జాబ్ మేళా

నరసన్నపేట: స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాల్లో ఏపీ స్టేట్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ సీహెచ్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఇందులో మహీంద్రా, అపోలో ఫార్మసీ, రెడ్డీ ల్యాబ్‌లతోపాటు పలు కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. దీంట్లో ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీఏ తదితర కోర్సులు పూర్తి చేసిన నిరుద్యోగులు పాల్గొనవచ్చన్నారు. ముందుగా ఏపీ ఎస్‌ఎస్‌డీసీ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకుని అడ్మిట్ కార్డు పొందిన వారే రావాలని స్పష్టంచేశారు. ఉదయం 10 గంటల నుంచి ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తామన్నారు.

నివగాం.. గరం గరం!



నివగాంలో అధికారులను, ప్రజాప్రతినిధులను నిలదీస్తున్న గ్రామస్తులు

- జన్మభూమి గ్రామసభలో అధికారుల నిలదీత
- సరుకులు ఇవ్వడం లేదంటూ రేషన్ కార్డుకు నిప్పు

కొత్తూరు: మండలంలోని నివగాంలో సర్పంచ్ టంకాల సులోచన అధ్యక్షతన గురువారం జరిగిన జన్మభూమి మా ఊరు గ్రామసభ గందరగోళం మధ్య ముగిసింది. అన్ని అర్హతలున్నా పింఛన్లు, రేషన్ కార్డులు, పక్కా ఇల్లు ఎందుకు మంజూరు చేయడం లేదని పలువురు లబ్ధిదారులు ఎంపీడీఓ రాజేశ్వరరావుతో పాటు టీడీపీ నేతలను నిలదీశారు. ఏడాది నుంచి రేషన్ సరుకులు ఇవ్వడం లేదంటూ నల్లాన హరిశ్చంద్రుడు అనే వ్యక్తి తన రేషన్‌కార్డును అధికారుల ఎదుటే కాల్చి నిరసన వ్యక్తం చేశాడు. గ్రామంలో మెగా రక్షిత పథకం నుంచి బురద నీరు వస్తుండటంతో వ్యాధులు ప్రబలుతున్నాయని పలువురు మహిళలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.

పార్టీ ఫిరాయింపులతో గ్రామం నాశనం..

గ్రామంలో కొంత మంది నేతలు పార్టీలు ఫిరాయించి గ్రామాన్ని నాశనం చేశారని పలువురు యువకులు నాయకుల తీరుపై మండిపడ్డారు. పార్టీలు మారి వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతున్నారు తప్ప గ్రామాన్ని అభివృద్ధి చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

పింఛన్ల మంజూరులో వివక్ష

- ఇబ్రహీంబాద్ సభలో నిలదీసిన వైఎస్సార్‌సీపీ వర్గం
- వాగ్వాదానికి దిగిన టీడీపీ నాయకులు



ఇబ్రహీంబాద్ గ్రామసభలో ఇరువర్గాల వాగ్వాదం

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలంలోని ఇబ్రహీంబాద్‌లో గురువారం జరిగిన జన్మభూమి– మా ఊరు గ్రామసభ రసాభాసగా మారింది. అర్హులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయకపోవడంపై వైఎస్సార్ సీపీ వర్గీయులు అధికారులను నిలదీశారు. పింఛన్లు మంజూరు చేయాలని కోరుతూ గత నాలుగు జన్మభూమి సభల్లో దరఖాస్తులు అందజేసినా ఎందుకు స్పందించలేదని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సనపల నారాయణరావు, సర్పంచ్ సనపల ఇందిర తదితరులు నిలదీశారు. పింఛన్లు, ఇళ్లు ఒకే వర్గానికి మంజూరు చేస్తున్నారని, 85 ఏళ్లు వయస్సు దాటిన వారికి పింఛన్ ఇవ్వకపోవడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. ఈ సమయంలో కొందరు టీడీపీ నాయకులు కలగజేసుకుని ఇళ్లకు వస్తేనే పింఛన్లు మంజూరు చేస్తామని అనడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎంపీటీసీ సీపాన పద్మావతి వర్గం వైఎస్సార్ సీపీ నాయకులతో వాగ్వాదానికి దిగింది. ఎంపీపీ రమణారెడ్డి స్పందిస్తూ నియోజక వర్గానికి 2000 వరకు పింఛన్లు మంజూరవుతున్నాయని చెప్పారు. ఇదిలా ఉండగా, శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ విద్యార్థులు జన్మభూమి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరు తీసుకొచ్చిన ఫ్లెక్సీలో మంత్రి కళా వెంకటరావు ఫొటో లేకపోవడంతో స్థానిక టీడీపీ నేతలు విద్యార్థులను ప్రశ్నించడం గమనార్హం.

సంక్షేమం ఏదీ?

- రామారాయపురంలో అధికారులను నిలదీసిన సర్పంచ్



రామారాయపురంలో అధికారులను నిలదీస్తున్న సర్పంచ్, బాధితులు

రాజాం: సంతకవిటి మండలం రామారాయపురంలో జన్మభూమి మా ఊరు గ్రామసభ వాడీవేడిగా సాగింది. తహసీల్దార్ గార సురేష్ ఆధ్వర్యంలో సభ నిర్వహించగా పంచాయతీ సర్పంచ్ ఎన్ని శ్రీనివాసరావు పలు సంక్షేమ పథకాలపై అధికారులను నిలదీశారు. గ్రామానికి చెందిన 60 మంది అర్హులకు మూడున్నరేళ్లుగా పింఛన్ అందడం లేదని, అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు ఎవరికి అందుతున్నాయో చెప్పాలని నిలదీశారు. ఈ సమయంలో తమ వద్ద ఉన్న ఆధారాలుతో పలువురు అర్హులు అధికారులు ముందుకు వచ్చి తమ నిరసన తెలియజేశారు. గ్రామ సమీపంలో సాయన్న చానల్ కారణంగా ముంపు వస్తుందని, అధికారులు ఆదుకోవడంలేదని గ్రామానికి చెందిన రిటైర్డ్ శాస్త్రవేత్త లక్ష్మీనారాయణ అధికారులు ముందు మొరపెట్టగా, అధికారుల్లో కనీసం చలనం కూడా కనిపించలేదు. దీంతో సర్పంచ్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ గ్రామసభను బహిష్కరిస్తున్నామని చెప్పివెను దిరిగారు. ఇదిలా ఉండగా గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం ఉదయం మూసేశారు. పాఠశాల సమీపంలో జరుగుతున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి ఇక్కడ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయినిని కూడా తరలించారు.



మూతపడిన ప్రాథమిక పాఠశాల

పిడిమందసలో పిడిగుద్దులు

- పరుగులు తీసిన అధికారులు



గ్రామసభలో వైఎస్సార్ సీపీ, టీడీపీ నాయకుల మధ్య వాగ్వాదం

మందస: మండలంలోని పిడిమందస పంచాయతీలో గురువారం జరిగిన జన్మభూమి–మా ఊరు గ్రామసభ రసాభాసగా మారింది. కేకలు, అరుపులు, వాగ్వాదాలు.. చివరకు కొట్లాటకు దారితీసింది. అభివృద్ధి పనులపై టీడీపీ ఒక బుక్‌లెట్ ప్రచురించి గ్రామసభలో పంపిణీ చేసింది. అయితే ఈ పనులు జరుగకుండా ఎలా ముద్రించారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులను ప్రశ్నించారు. దీంతో టీడీపీ నాయకులు కలుగుజేసుకోవడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఏం జరుగుతుందో తెలియక అధికారులు గ్రామసభ నుంచి పరుగులు తీశారు. ఈలోగా ఎంపీడీఓ పడాల చంద్రకుమారి చెవిలోని బంగారు ఆభరణం తుళ్లిపోయింది. కొంతసేపు తర్వాత వివాదం సద్దుమణిగింది. పోలీసులు కూడా రావడంతో గ్రామసభను తిరిగి సర్పంచ్ గేదెల రామకృష్ణ అధ్యక్షతన ప్రశాంతంగా నిర్వహించారు.

అమరావతి గ్రాఫిక్స్ మాకెందుకు?

- మున్సిపల్ ఆర్‌డీని నిలదీసిన మొగిలిపాడు గ్రామస్తులు



జన్మభూమి కమిటీ సభ్యుడిని చుట్టుముట్టిన మొగిలిపాడు మహిళలు

కాశీబుగ్గ : రేషన్ సరుకులు అందక ఇబ్బందులు పడుతుంటే రాజధాని అమరావతి గ్రాఫిక్స్ తమకెందుకని మొగిలిపాడు గ్రామస్తులు మున్సిపల్ ఆర్‌డీ కె.రమేష్‌ను నిలదీశారు. యాభైకు పైగా రేషన్‌కార్డులకు బియ్యం, చంద్రన్న కానుకలు ఇవ్వలేదని, దీనిపై ప్రశ్నిస్తే ప్రతిసారీ సాకులు చెబుతున్నారంటూ మండిపడ్డారు. గురువారం నిర్వహించిన జన్మభూమి–మాఊరు గ్రామసభలో స్థానికులు మాట్లాడుతూ రేషన్ సరుకులపై అధికారులను ప్రశ్నిస్తుండగా ఆర్‌డీ సమావేశం మధ్యలోనే వెళ్లిపోయారు. ప్రజల సమస్యలు 2015లో ఫిర్యాదు చేసినా ఇంతవరకు పట్టించుకోలేదని అడిగితే అర్ధాంతరంగా అధికారులు సమావేశాన్ని ముగించడం దారుణమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జన్మభూమి సభ్యులను చుట్టుముట్టి నిలదీశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్‌నాయుడు, మున్సిపల్ డిప్యూటీ చైర్మన్ గురిటి సూర్యనారాయణ, వార్డు కౌన్సిలర్ దున్న నిర్మలాసత్యం, కౌన్సలర్లు లొడగల కామేశ్వరరావు, గాలి కృష్ణారావు, పట్ట మల్లేసు, బడ్డ నాగరాజు, టౌన్‌ప్లానింగ్ అధికారి సత్యంనారాయణ పాల్గొన్నారు.

ప్రతిపక్ష నాయకులు మాట్లాడకూడదు

- జన్మభూమి సాక్షిగా గార తహసీల్దార్ హుకుం

గార : 'నీవు ప్రతిపక్ష నాయకుడివి.. నీవు మాట్లాడకూడదు..' అంటూ గార తహసీల్దార్ ఆర్నేపల్లి సింహాచలం హుకుం జారీ చేయడంతో గ్రామసభకు వచ్చిన వారంతా అవాక్కయ్యారు. శాలిహుండంలో గురువారం జన్మభూమి– మా ఊరు గ్రామసభ నిర్వహించారు. మరుగుదొడ్డి లేనివారికి పింఛన్, రేషన్ కార్డు రద్దుచేస్తామని తహసీల్దార్ ప్రకటించారు. ఈ సమయంలో ఎస్సీ నాయకుడు చింతల గడ్డెయ్య లేచి 'అయ్యా.. మాకు స్థలం లేదు.. అందుకే మరుగుదొడ్డి కట్టుకోలేకపోయాను. దీనికి ఏదైనా మర్గాం చూడాలి.. అంతే తప్ప కార్డు రద్దుచేస్తామని చెప్పడం ఏంటి బాబూ?' అని అడిగారు. దీంతో తహసీల్దార్ స్పందిస్తూ నువ్వు ప్రతిపక్ష నాయకుడువి.. నువ్వు మాట్లాడకూడదని చెప్పడంతో సమావేశంలో గందరగోళం చోటుచేసుకుంది. ఇంతలో టీడీపీ నాయకులు కలుగుజేసుకుని సమస్యను పక్కతోవ పట్టించారు.

జన్మభూమిలో తోపులాట



గ్రామసభలో నెట్టుకుంటున్న ఇరువర్గాలు

మెళియాపుట్టి: మండలంలోని వసుంధర గ్రామంలో గురువారం జరిగిన జన్మభూమి–మా ఊరు కార్యక్రమంలో తోపులాట చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త బి.లక్ష్మణరావు ఇళ్లు, మరుగుదొడ్లు బిల్లులు అందని విషయమై ప్రస్తావించి సమస్యపై తెలియజేయాలని కోరారు. ఈ సమయంలో కొందరు కలగజేసుకుని వాగ్వాదానికి దిగారు. గ్రామానికి చెందిన సుభాష్ ఉపాధి వేతనాలు అందని విషయమై ప్రశ్నించడంతో తోపులాటకు దారితీసింది. వెంటనే పోలీసులు జోక్యం చేసుకొని సమస్యను సద్దుమణిగించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సీతారామయ్య, ఎంపీపీ ఎస్.రాజేశ్వరి, ఎస్.మోహనరావు, ఎంపీడీఓ చిరంజీవి, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

25వ రోజుకు చేరిన మత్స్యకారుల దీక్షలు

శ్రీకాకుళం పాతబస్టాండ్: మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా మత్స్యకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 25వ రోజుకి చేరాయి. ఈ దీక్షల్లో సంతబొమ్మాళి మండలంలోని ఉమ్మిలాడ, గార మండలంలోని బలరాంపురం గ్రామాల మత్స్యకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్పించే వరకు ఉద్యమాలు ఆగవని స్పష్టం చేశారు. దీక్షలో మూగి ఆదిలక్ష్మి, కృష్ణమూర్తి, రామారావు, మేరుగు అప్పారావు, కొడ రాజులు, గుంటు సత్యం, ఆర్జల సావిత్రి, వాసుపల్లి జయమ్మ, యర్రయ్య, కొడ పోలమ్మ, శిలకోటి లక్ష్మి, సూరాడ లక్ష్మమ్మ, కోనాడ నర్సింగరావు, వాసుపల్లి మల్లేశ్వరరావు, మత్స్యకార సంఘం నాయకులు దూడ సుధాకర్, చింతపల్లి సూర్యనారాయణ, మైలపల్లి నర్సింహమూర్తి, మోసా ఫల్గుణరాజు, మైలపల్లి పోలీసు, లక్ష్మడు, కొడ లక్ష్మణరావు, గనగళ్ల మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆదాయమంతా ఉద్యోగుల జీతాలకే..

- మంత్రి అచ్చెన్నాయుడు

నందిగాం: రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం అంతా ఉద్యోగుల జీతభత్యాలకు, రిటైర్డు ఉద్యోగుల పెన్షన్‌కే సరిపోతోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం నందిగాం మండలం నర్సిపురం పంచాయతీలో సర్పంచ్ ప్రగడ ఇంద్రావతి అధ్యక్షతన జరిగిన జన్మభూమి–మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ఆదాయం కంటే ఖర్చు ఎక్కువ అవుతోందన్నారు. ముఖ్యమంత్రి అప్పులతో నెట్టుకువస్తున్నారని చెప్పారు. రైతులకు అందాల్సిన బీమా పరిహారం విషయంలో నందిగాం, పూండీ ఏపీజీవీబీలు, పెద్దతామరాపల్లి ఆంధ్రాబ్యాంకు, కాశీబుగ్గ అలహాబాద్ బ్యాంకు అధికారులను బాధ్యులుగా చేస్తూ మంత్రి మండిపడ్డారు. ఒకానొక దశలో బ్యాంకు అధికారులపై ఏకవచన మాటలతో హెచ్చరించారు. ఆఫ్‌షోర్‌ను పూర్తి చేసి జూన్ నాటికి 10 వేల ఎకరాలను నీరందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంకు సీఈఓ సత్యనారాయణ, ఎంపీడీఓ పి.రాంబాబు, తహసీల్దారు ఎస్‌వీ నాగేశ్వరరావు నాయకులు పినకాన అజయ్‌కుమార్, వంశధార ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మళ్ల బాలకృష్ణారావు, కొన్ని ప్రసాదరావు, సర్లాన సుజాత తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప యాత్ర





ఆరోగ్యం జాగ్రత్త : తాతతో మనవడు



ఏమైందమ్మా : కష్టాలు తెలుసుకుంటూ..



నేనున్నా : ఆప్యాయంగా పలకరిస్తూ..



అధైర్య

నవ వసంతం



అనుబంధం
కర్రేవాండ్లపల్లె సమీపంలో జగనన్నతో చెల్లెమ్మలు



ప్రజా సంకల్పం : చిత్తూరు జిల్లా పుంగనూరు నిం



పెద్దూరులో జననేతతో కలిసి నడుస్తున్న ముస్లి

ఆశీర్వచనం



కర్రేవాండ్లపల్లెలో వేదపండితుల ఆశీర్వచనాలు

• అల్లాహ్..



ముస్లిం మత పెద్దలతో ప్రార్థన

• దీవెనలు



జగనన్నకు ఆశీర్వచనాలు

కొండంత భరోసా



కొత్తపల్లెలో నవరత్నాలను వివరిస్తూ..

హాయ్ అన్నా



అన్నతో కరచాలనం చేయాలని..





...డొద్దు : పెద్దూరులో ఓదార్పు



అవ్వా..! పింఛనొస్తోందా? : ఊటుపల్లె వద్ద..



ఆత్మీయ స్పర్శ: ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ..



...యోజకవర్గం పెద్దూరులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అభిమానులు

బిడ్డల చదువు గురించి చీకూచింతా అక్కర్లేదు.. చదువు భారం నాదే..

చెల్లెమ్మ ముఖంలో సంతోషం

బియ్యం గింజలకూ చాలని పింఛను మొత్తాన్ని పెంచి వృద్ధాప్యంలో ఆసరా ఇస్తా.

మనుమడి మాటతో అవ్వ గుండెలో ఆనందం

ఖరీఫ్ వస్తుందంటే సాగు పెట్టుబడికి రుణమెవరిస్తారని బెంగ పడక్కర్లేదు.. ముందుగానే ఇందుకవసరమైన సొమ్ము చెల్లిస్తాం..

జననేత హామీతో అన్నదాత మోమున దరహాసం

కంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీం రద్దు చేస్తాం. ఉద్యోగ విరమణ తర్వాత ధైర్యంగా బతకవచ్చు.. *ఉద్యోగులందరిలో చిగురించిన కొత్త ఆశ*

చిత్తూరులో సహకార పాలడెయిరీని అధికారంలోకి రాగానే తెరిపిస్తాం *పాడిరైతుల్లో..సంస్థ కార్మికుల బతుకుల్లో పాలు పొంగించే కబురు*

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో అన్ని వర్గాలూ తమ గోడును వెళ్లబోసుకుంటున్నాయి. వారందర్నీ ఊరడిస్తూ జగనన్న చెబుతున్న మాటలు ఆశలు నింపుతున్నాయి. ఆనందాన్ని పంచుతున్నాయి. పాదయాత్ర గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో కొనసాగింది.

• నీవెంటే



...ం

• కోలాహలం



పుంగనూరు నియోజకవర్గం కర్రేవాండ్లపల్లెలో 'సంకల్పానికి' ఆత్మీయ స్వాగతం

దివ్యమైన ఊరట



దివ్యాంగుడికి భరోసా ఇస్తున్న జననేత

Praja Sankalpa Yaatra



హెల్త్ కార్డు చెల్లడంలేదన్నా..



'అయ్యా..! నా భర్త రఘు, నేను కలికిరి టమాట మార్కెట్‌లో దినసరి కూలీలుగా పనిచేస్తున్నాం. మాకు ముగ్గురు కుమార్తెలు. ఆఖరి బిడ్డ సంధ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ అనారోగ్యానికి గురైంది. చెన్నైకి తీసుకెళ్లాం. లివర్ సంబంధిత వ్యాధి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. బతికున్నంత కాలం మందులు వాడాలని చెప్పారు. ఇప్పటికే నాలుగు లక్షల దాకా అప్పుచేసి ఖర్చుచేశాం. ఎన్టీఆర్ హెల్త్ కార్డు ఉన్నా చెల్లకుండా పోయింది' అంటూ కలికిరి మాదిగపల్లెకు చెందిన నిర్మల జగన్‌మోహన్ రెడ్డి ఎదుట కన్నీళ్లు పెట్టారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తానే అన్ని ఆపరేషన్లు ఆరోగ్యశ్రీకి వర్తించేలా చూస్తామని జననేత హామీ ఇచ్చారు. – పలమనేరు

మేము సైతం..



సంకల్పయాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది. మహానేత కుటుంబంపై ఉన్న అభిమానం పలువురిని జగనన్న వెంట నడిపిస్తోంది. పుంగనూరు మున్సిపల్ కౌన్సిలర్ ఎస్ఎం నయాజ్ తన బుల్లెట్ వాహనానికి వైఎస్సార్‌సీపీ జెండా కట్టుకుని యాత్రలో పాల్గొంటున్నారు. జిల్లాలోకి పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి జననేత వెంటే ఉంటున్నట్టు ఆయన పేర్కొన్నారు. – పలమనేరు

సంకల్ప దారిలో..



ప్రజాసంకల్పయాత్ర దారిపొడవునా వైఎస్సార్‌సీపీ పతాకాలు రెపరెపలాడాయి. సదుం మండల సరిహద్దు నుంచి కిలోమీటరు పొడవున మహిళలు పార్టీ పతాకాలతో రోడ్డుకిరువైపులా నడిచిరావడం కన్పించింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సదుం మండల సరిహద్దులోకి రాగానే పెద్దసంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు జననేతకు ఘన స్వాగతం పలికారు. – బి.కొత్తకోట

ఎలా బతికేదయ్యా?

తిరుమల, తిరుపతి దేవస్థానాల్లో తాత్కాలిక, అవుట్ సోర్సింగ్ పద్ధతిన వందలాది మంది సంభావన ఉద్యోగులు దినసరి వేతనాలతో పనిచేస్తున్నారు. 25 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం నెలకు రూ.10 వేలు ఇస్తున్నారు. కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఉద్యోగ భద్రత లేదు. మాకు న్యాయం జరిగేలా చూడాలి' అంటూ పలువురు అర్చకులు ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి సమీపంలో పాదయాత్రగా వస్తున్న జననేతతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. – పలమనేరు

'గుండె'నిండా ప్రేమతో..





'రైతు కుటుంబంలో పుట్టా. నేల తల్లినే నమ్ముకున్నా. వర్షాలు లేక పంటలు పండలేదు. తీవ్ర అవస్థలు పడ్డాం. అలాంటి సమయంలోనే నా గుండెకు జబ్బు చేసింది. లక్షల రూపాయలు పెట్టి వైద్యం చేయించుకునే స్థోమత లేక ప్రాణంపై ఆశలు వదులుకున్నా. మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ కొండంత అండనిచ్చింది. ఒక్క పైసా ఖర్చుకాకుండానే ప్రాణాలు నిలబెట్టింది. రాజన్న బిడ్డ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రగా వస్తున్నాడని తెలిసి ఆయన అభిమానులకు దాహం తీర్చాలని అనుకున్నా. 2009 వాటర్ బాటిళ్లను నా భార్య అమరావతితో కలిసి పంపిణీ చేస్తున్నా'నని కురబలకోట మండలం కొత్తపల్లెకి చెందిన రవీంద్రారెడ్డి తెలిపారు. – తిరుపతి మంగళం

శ్రీకాకుళం | శుక్రవారం | జనవరి | 5 | 2018 సాక్షి

ఆదిత్యునికి రూ.2 లక్షల విరాళం



లక్ష రూపాయల నగదును ఇవోకు అందజేస్తున్న రమేష్‌బాబు



అన్నదానానికి విరాళ చెక్‌ను అందజేస్తున్న శ్రీనివాసరాజు

అరసవల్లి: అరసవల్లి శ్రీసూర్య నారాయణ స్వామికి పలువురు భక్తులు గురువారం కూడా విరాళాలు సమర్పించారు. స్థానిక నగరానికి చెందిన వ్యాపారి ఎస్.శ్రీనివాసరాజు రూ.లక్ష చెక్కును అన్నదానానికి ఈవో శ్యామలాదేవికి అందజేశారు. నగరానికి చెందిన స్టీల్ వస్తువుల వ్యాపారి కొంచాడ రమేష్‌బాబు, సత్యవతి దంపతులు రూ.లక్ష విరాళాన్ని స్టీల్ క్యూలైన్ల తయారీకి వినియోగించడానికి అందజేశారు. కాగా, రథసప్తమి సందర్భంగా ఆయన పరిసరాల్లో చేపడుతున్న పనులను ఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఉత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. పుష్కరిణి రోడ్డులో మొబైల్ వ్యాపారాలకు అవకాశాలు లేవని స్పష్టం చేశారు.

9న 'చలో ఆర్.ఎం.కార్యాలయ ముట్టడి'

శ్రీకాకుళం అర్బన్: విజయనగరం నెక్ రీజియన్ పరిధిలో ఏపీఎస్ ఆర్టీసీలో పనిచేస్తున్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఈనెల 9వ తేదీన 'చలో ఆర్.ఎం.కార్యాలయ ముట్టడి' చేయక తప్పదని ఆర్టీసీ గుర్తింపు సంఘం ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు హెచ్చరించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శ్రీకాకుళంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా ఆర్టీసీ ఎన్ఎంయూ రీజనల్ అధ్యక్షుడు వై.అప్పయ్య మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఆర్ఎం కార్యాలయ ముట్టడి తప్పదని, సమ్మెకు కూడా వెనుకాడమన్నారు. శ్రీకాకుళం ఒకటి, రెండు డిపోలకు చెందిన ఎన్ఎంయూ నాయకులు బి.టి.రావు, ఎం.ఎన్.రావు, వి.శాంతరాజు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో వి.డి. రావు, ఎ.జి.రాజులు, బి.వి.శంకర్, ఎస్.ఎస్.రావు, జె.ఆర్.రావు, పి.వి.రమణ, వి.వేణు, జి.పి.ఆర్.రావు, పి.వై. రావు, సీహెచ్.జె. రావు, బి.టి.నాయుడు, ఆర్‌కె మూర్తి, కెపి రావు, కెవిఆర్ మూర్తి, బి.గోపి, టి.వి.రావు, జి.కృష్ణ, తదితరులు ఉన్నారు.

స్కీమ్ వర్కర్ల సమస్యలపై 23న సమ్మె

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 23న దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.శ్రీనివాస్, డి.గోవిందరావు తెలిపారు. శ్రీకాకుళం నగరంలో సీఐటీయూ కార్యాలయంలో గురువారం స్కీమ్ వర్కర్ల సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ ప్రకారం ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న వారిని కార్మికులుగా గుర్తించాలన్నారు. జనవరి 23న సమ్మె చేసి అన్ని మండలాల్లో ప్రదర్శనలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 20, 21తేదీల్లో స్కీమ్ వర్కర్ల జీపు జాతాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఊరించి.. ఉసూరుమనిపించి

- సీఎం పర్యటనపై పెదవి విరుపు
- సమస్యలపై చర్యలు శూన్యం
- గత హామీలను ప్రస్తావించని ముఖ్యమంత్రి



ఇచ్ఛాపురం/ఇచ్ఛాపురం రూరల్: సీఎం చంద్రబాబు నాయుడు తొలిసారిగా తమ ప్రాంతానికి వస్తున్నారని తెలిసి తమ సమస్యలు తీరుతాయన్న ఆశతో ఎదురు చూసిన ఇచ్ఛాపురం వాసులకు ఆడియాశలే మిగిలాయి. ఐదవ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఇచ్ఛాపురం వచ్చిన సీఎం.. కేవలం మరుగుదొడ్లపైనే సుదీర్ఘ ప్రసంగం చేశారు. మత్స్యకారులకు ఇచ్చిన హామీలు గురించి ప్రస్తావించకపోవడం దారుణమని పలువురు బహిరంగంగా విమర్శిస్తున్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు భరోసా ఇవ్వలేదు. కొబ్బరి రైతులకు ఓదార్పు దక్కలేదు. మత్స్యకారులకు ఇచ్చిన హామీల ఊసే లేదు. సీఎం పర్యటనలో ఊరట లభిస్తుందనుకున్న అన్ని వర్గాల ప్రజలు పెదవి విరుస్తున్నారు. హామీల గురించి ప్రస్తావించకుండా.. కిడ్నీ నియంత్రణకు తీసుకునే చర్యలు చెప్పకుండా ఆయన ప్రసంగించడంతో అంతా నిరాశ చెందుతున్నారు.

హామీ మరిచిపోవడం మోసగించడమే



జిల్లా వ్యాప్తంగా మత్స్యకారులు చేస్తున్న ఆందోళనలు టీడీపీ నేతల ద్వారా సీఎం తెలుసుకుని, న్యాయం చేస్తారని ఆశించాం. మత్స్యకారులకు ఉపాధి, కోల్డ్ స్టోరేజ్‌లను ఏర్పాటు చేస్తామన్నారే గానీ ఆయన ఎన్నికల సమయంలో ఎస్టీల్లో చేర్పిస్తామని, 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని ఇచ్చిన హామీ ఇప్పుడు మరిచిపోవడం మమ్మల్ని నమ్మించి మోసం చేయడమే. అధికార నేతలు మాకు ఇస్తున్న మద్దతు కేవలం ఓదార్పు కోసమేనని తేలిపోయింది.

– బుడ్డ కాంతారావు, మత్స్యకార ప్రతినిధి

కిడ్నీ వ్యాధిగ్రస్తులకు భరోసా ఇవ్వలేదు



ఉద్దానం ప్రాంతంలో ప్రబలుతున్న కిడ్నీ వ్యాధుల శాశ్వత నివారణకు చర్యలు తీసుకుంటారని ఎంతగానో ఆశించాం. కేవలం డయాలసిస్ రోగులకు ఇస్తున్న పింఛన్ గురించి, కిడ్నీ వ్యాధి ప్రాంతాల్లో వంశధార నుంచి నీరు ఇస్తామంటూ ప్రస్తావించారే తప్ప ప్రస్తుతం వ్యాధితో బాధపడుతున్న వారికి భరోసా అందించలేదు. కనీసం గ్రామాల్లో వైద్య సహకారం, మందులు ఇస్తామని, వైద్యుల్ని నియమిస్తామని హామీ ఇవ్వకపోవడం నిరాశ పరిచింది.

– తిప్పన మోహిని, కిడ్నీవ్యాధి బాధితురాలు

ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

గతంలో టీడీపీ ప్రభుత్వం హయాంలో అప్పటి స్పీకర్ ప్రతిభా భారతి మా గ్రామం దరిలో ఉన్న బహుదానదిపై వంతెన నిర్మించేందుకు హామీ ఇచ్చారు. కానీ అది ఇప్పటికీ నెరవేరలేదు. మళ్లీ ముఖ్యమంత్రికి మా గ్రామస్థులందరూ సమస్యను వివరించాం. ఆయన స్పందించి వంతెన నిర్మాణానికి హామీ ఇచ్చారు. అయితే ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారని విశ్వశిస్తున్నాం.

– అరకబద్ర గ్రామస్తులు

ఘనంగా సహాయ మాత దేవాలయ ప్రతిష్ఠ

- శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి తరలివచ్చిన క్రైస్తవ భక్తులు



ప్రార్థనలు చేస్తున్న మత గురువు బిషప్ ఇన్నయ్య

వీరఘట్టం: మండల కేంద్రానికి సమీపంలో మరియగిరి వద్ద ఇటీవల నిర్మించిన సహాయ మాత దేవాలయ ప్రతిష్ఠ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీకాకుళం మేత్రాసనం పీఠాధిపతి అడ్డగట్ల ఇన్నయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేపట్టారు. సహాయమాత దేవాలయ ప్రతిష్టకు వచ్చిన వీరఘట్టం, చిట్టపుడివలస, సివిని, పార్వతీపురం, బెలగాం, గరుగుబిల్లి, తూడి, పాలకొండ, వంగర, తలవరం, సంకిలి, నవగాం, పాలవలస గురుమండలాల పీఠాధిపతులు ప్రార్థనలు చేశారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి క్రైస్తవ భక్తులు తరలివచ్చారు. అనంతరం మరియగిరి కొండను భక్తులు అధిరోహించి మేరిమాతను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

అడ్డదారిలో వృద్ధాప్య పింఛన్లు మంజూరు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగులు

వంగర: అనర్హులకు వృద్ధాప్య పింఛన్లు కట్టపెట్టేందుకు రాజాం నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు అడ్డదారులు తొక్కుతున్నారని రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు ధ్వజమెత్తారు. గురువారం రాత్రి మరువాడలో ఆయన మాట్లాడుతూ.. రాజాం, వంగర, రేగిడి, సంతకవిటి మండలాల్లో ఆధార్ కార్డుల్లో తప్పుడు వయసు నమోదు చేసుకుని దొడ్డిదారిన పెన్షన్లు పొందుతున్నారని ఆవేదన చెందారు. ఆధార్ కార్డుల్లో తప్పుడు వయసును నమోదు చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వంగర మండలంలో టీడీపీ నేతలు అధికారులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. ఈ విషయంపై శాసన సభలో చర్చిస్తామని, తక్షణమే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. జన్మభూమి–మా ఊరు పేరుతో బట్వాడా చేస్తున్న పెన్షన్లను యుక్త వయసున్న వారికే జారీ చేసే పనిలో టీడీపీ కేడర్ ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శులు ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ, ఉదయాన మురళీకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు కరణం సుదర్శనరావు, యూత్ అధ్యక్షుడు వేమిరెడ్డి సూర్యనారాయణ, పార్టీ కార్యదర్శి బొంతు వెంకటరావు, ఎంపీటీసీ తెంటు జోగినాయుడు, మాజీ సర్పంచ్ శనపతి సత్యారావు పాల్గొన్నారు.

పవిత్రమైంది 20వ పాసురం

ఎచ్చెర్ల క్యాంపస్: ధనుర్మాస వ్రతంలో 20వ పాసురం ప్రధానమైందని తిరుమల తిరుపతి దేవస్థానం అళ్వార్ దివ్య ప్రబంద ప్రాజెక్టు ఉపన్యాసకులు పైడి వేణురామానుజదాసు అన్నారు. కేశవరావుపేట పంచాయతీ లక్ష్మాడిపేట గ్రామంలోని కోదండ రామ స్వామ దేవస్థానంలో గురువారం ప్రత్యేక పూజలు 20వ పాసురం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధనుర్మాస వ్రతం ఆచరించటం వల్ల భక్తుల కోర్కెలు తీరతాయన్నారు. వెంకటా పురంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదలవలస కూర్మ రామానుజ దాసు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణ పనులు అడ్డుకుందాం

- కల్యాణమండపం పనులపై నిరసన, ర్యాలీ నేడు
- వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ ధర్మాన ప్రసాదరావు



ధర్మాన ఆధ్వర్యంలో సమావేశమైన పార్టీ నేతలు

శ్రీకాకుళం అర్బన్: శ్రీకాకుళం నియోజకవర్గంలో అరసవల్లి కూడలి సమీపంలోని బడ్జెట్ హోటల్ వద్ద అక్రమంగా నిర్మిస్తున్న కల్యాణ మండపాన్ని అడ్డుకునేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ, నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం చేపడుతున్నారు. పార్టీ రీజనల్ కో–ఆర్డినేటర్ ధర్మాన ప్రసాదరావు నాయకత్వంలో వీటిని నిర్వహించబోతున్నారు. ఉదయం 10 గంటలకు పార్టీ కార్యాలయం నుంచి నగరంలోని 50 డివిజన్‌లకు చెందిన ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో భారీగా ర్యాలీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. వీటి నిర్వహణపై ధర్మాన ప్రసాదరావు ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకులు గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ధర్మాన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు చేస్తున్న అన్యాయాలు, అక్రమాలు, అవినీతిపై ప్రజల గొంతుగా ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అరసవల్లి శ్రీసూర్యనారాయణస్వామి దేవస్థానానికి చెందిన స్థలంలో నిర్మించిన బడ్జెట్ హోటల్ వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మితమవుతున్న కల్యాణ మండపం పనులను అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వ్యవహారంపై ప్రజాక్షేత్రంలోనే తేల్చుకునేందుకు ప్రజల తరపున పోరాడేందుకు పార్టీ శ్రేణులు సమయాత్తమవుతున్నారు. టీడీపీ హయాంలో ఆ పార్టీకి చెందిన నాయకులు చేస్తున్న అవినీతి, అక్రమాలకు ఎటువంటి నిబంధనలు, ఆంక్షలు వర్తించవనేలా వ్యవహరించడం శోచనీయమన్నారు. ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలు, దుర్మార్గాలను ప్రజలకు వివరించేందుకు చేపడుతున్న ఈ ర్యాలీ, నిరసన ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ నగర అధ్యక్షుడు సాధు వైకుంఠరావు, పార్టీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ అంధవరపు సూరిబాబు మాట్లాడుతూ టీడీపీ నాయకులు చేస్తున్న అన్యాయాలపై పలు సమావేశాల్లో నిలదీసినా ఫలితం లేకపోయిందన్నారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు ఎం.వి.పద్మావతి, మామిడి శ్రీకాంత్, శిమ్మ రాజశేఖర్, చల్లా రవి, కెవిఎల్ ప్రసాద్, మండవల్లి రవి, చల్లా అలివేలు మంగ, మెంటాడ స్వరూప్, టి.కామేశ్వరి, బైరి మురళి, అప్పలాచారి, ఆర్ఆర్ మూర్తి, తంగుడు నాగేశ్వరరావు, అబ్దుల్ రెహమాన్, రావాడ జోగినాయుడు, చీమల తారకేశ్వరరావు పాల్గొన్నారు.

అరెస్టులు అప్రజాస్వామికం

- బెంతో ఒడియా నాయకుల అరెస్టును ఖండించిన వైఎస్సార్ సీపీ నేతలు
- వ్యక్తిగత పూచీకత్తులపై వదలాలని కోరినా నిరాకరించిన పోలీసులు

కవిటి/కంచిలి: వైఎస్సార్‌సీపీలో కీలక నేతలుగా గుర్తింపు పొందిన ఇద్దరు నేతలు జిల్లా బెంతొ ఒడియా సంఘం మాజీ అధ్యక్షుడు రజనీకు మార్‌దొళాయి, ఇచ్ఛాపురం ఏఎంసీ మాజీ చైర్మన్ శ్యాంపురియాలను కవిటి పోలీసులు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని ఆ పార్టీ నేతలు తీవ్రంగా ఖండించారు. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్ఛాపురం జన్మభూమి మా ఊరు గ్రామసభలో పాల్గొనేందుకు వస్తున్న నేపథ్యంలో ఇద్దరు నేతలను ముందస్తుగా అరెస్టు చేయమని జిల్లా పోలీసు అధికారుల నుంచి వెలువడిన ఆదేశాల మేరకు రజనీకుమార్‌ను బల్లిపుట్టుగలోను, శ్యాంపురియాను పాతవరకలో అరెస్ట్ చేసి కవిటి పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు. సాయంత్రం సీఎం సభ అయ్యేవరకు ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదని పోలీసులు కచ్చితంగా చెప్పేశారు. తమ సామాజిక వర్గమైన బెంతొ ఒడియాలకు ఎస్టీ రిజర్వేషన్‌కు సంబంధించి సీఎం సభకు వెళ్లి నిరసనలు తెలుపుతారనే అనుమానంతో అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. వాస్తవానికి కంచిలి మండలంలో వామపక్ష పార్టీలకు చెందిన ఇద్దరి నేతలను, టీడీపీకి అనుబంధంగా ఉన్న నేతలను కూడా కంచిలి పోలీసులు అరెస్ట్ చేశారు. కానీ ఓ అధికార పార్టీ నేత వచ్చి పూచీకత్తుపై కంచిలి మండలానికి చెందిన టీడీపీ అనుకూల బెంతొ ఒడియానేతలకు మాత్రం విడిచిపెట్టేశారు. కవిటి మండలానికి చెందిన ఇరువురు నేతలనూ సాయంత్రం వరకు కవిటి పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించడం అప్రజాస్వామిక చర్య అని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నేతలు నర్తు రామారావు, పి.ఎం.తిలక్, నవీన్‌కుమార్ అగర్వాలా, పూడి నేతాజీ, బి.జయప్రకాష్, ఉలాల శేషుయాదవ్, కడియాల ప్రకాష్, బద్రి ప్రకాష్, వై.నీలయ్య, ఎన్ని అశోక్, బదకల భాస్కరరావులు పోలీసుల చర్యలను తీవ్రంగా ఖండించారు. మనిషికో న్యాయం పార్టీకో ధర్మం చూపుతూ పోలీసు సిబ్బంది వ్యవహరించిన పక్షపాత ధోరణి అధికార తెలుగుదేశం పార్టీ దురాగతాలకు పరాకాష్టగా నిలుస్తుందని తీవ్రంగా మండిపడ్డారు. తమకు రిజర్వేషన్‌లు ఇస్తారా లేదా అన్న విషయాన్ని నిర్ణయించాల్సిన ముఖ్యమంత్రిని కలవనివ్వకపోవడంపై బెంతొ ఒడియా సామాజిక వర్గం ప్రజలు పోరుబాట పడతారని నేతలు అన్నారు. బెంతొ ఒడియాలు ఇప్పటికైనా తెలుగుదేశం ప్రభుత్వం అనుసరిస్తున్న సవతి ప్రేమను కళ్లు తెరిచి గుర్తించాలని నర్తు రామారావు హితవు పలికారు. భారీ సంఖ్యలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు స్టేషన్‌కు వెళ్లి నేతలకు సంఘీభావం ప్రకటించారు.


కవిటి పోలీస్‌స్టేషన్‌లో బెంతొ ఒడియా నాయకులకు సంఘీభావం ప్రకటిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



కంచిలి పోలీస్‌స్టేషన్‌లో వామపక్షపార్టీ నేతలను పరామర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ నేత ఇప్పిలి కృష్ణారావు

వామపక్ష నేతల అరెస్టు..

సీఎం చంద్రబాబునాయుడు ఇచ్ఛాపురం జన్మభూమి బహిరంగ సభలో పాల్గొనేందుకు వచ్చిన నేపథ్యంలో కంచిలి మండలానికి చెందిన సీపీఐ నేతలు సాలిన నారాయణస్వామి, జాజిమొగ్గల తరిణిలను పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో విషయాన్ని తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు ఇప్పిలి కృష్ణారావు వెళ్లి వారిని కలిసి సంఘీభావం ప్రకటించారు.

నిర్వాసిత గ్రామంలో ముందస్తు అరెస్టులు

కొత్తూరు: ఇచ్ఛాపురంలో సీఎం చంద్రబాబు బహిరంగ సభలో నిర్వాసిత సమస్యలపై నిలదీస్తారని ముందస్తుగా అరెస్టులు చేశారు. మండలంలోని ఇరపాడు నిర్వాసిత గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొయిలాపు సంజీవరావు, పొర్ని సూర్యనారాయణలను గురువారం తెల్లవారి జామున కొత్తూరులో అరెస్టు చేసి స్టేషన్‌కు తీసుకు వచ్చారు. బోయ సామాజిక వర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చవద్దు అంటూ ఆందోళన చేస్తున్న ఏపీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పత్తిక కుమార్‌ను అరెస్టు చేసి కొత్తూరు స్టేషన్‌లో ఉంచారు. వీరిపై బైండోవర్ కేసు నమోదు చేసి సాయంత్రం విడిచిపెట్టినట్లు హెచ్‌సీ కాంతారావు తెలిపారు.

హక్కులు హరిస్తున్న టీడీపీ సర్కారు

గార: జన్మభూమిలో పాల్గొనేందుకు వస్తున్న సీఎం చంద్రబాబునాయుడు వద్ద ఎస్సీలు, ఎస్టీల సమస్యలు చెప్పుకుందామన్న ఎమ్మార్పీఎస్ నాయకులను ముందుగానే పోలీసులు అడ్డుకోవడంపై ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాణా శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఉదయం 6 గంటలకు చింతువలసలో శ్రీనివాస్‌ను తన స్వగృహం వద్ద అరెస్టు చేసి గార పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సీఎం పాల్గొనే సభలో నిరసనలు తెలుపుతారన్న భావనతో తమను అడ్డుకున్నారని, ఇది సామన్యుడి హక్కులను హరించడమేనని అన్నారు. ఈయనతో పాటు రూరల్ మండల ఎమ్మార్పీఎస్ నాయకుడు దాసరి తిరుమలరావు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.


సభా ప్రాంగణం వద్ద నర్తు నరేంద్రకు చెందిన ఫ్లెక్సీని చించేసిన దృశ్యం


ఇచ్ఛాపురంలో ట్రాక్టర్ నడుపుతున్న సీఎం చంద్రబాబునాయుడు

నిరాశే మిగిలింది

కంచిలి, ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం నియోజకవర్గ కేంద్రంలో గురువారం నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన మహిళల్ని నిరాశపర్చింది.

- వెలుగు సంస్థ ద్వారా వివిధ జిల్లాల నుంచి సైతం స్వయంశక్తి సంఘాల మహిళలను పెద్దసంఖ్యలో తరలించారు. అయితే ముఖ్యమంత్రి ప్రసంగంలో మహిళల అభివృద్ధి కోసం పెద్దగా మాట్లాడకపోవటంతో వారంతా నిరాశచెందారు.
- సభలో అగ్రభాగం మరుగుదొడ్ల నిర్మించాలనే అంశం మీదే సుదీర్ఘం గా మాట్లాడటంతో మహిళలకు చిరాకు తెప్పించింది. పసుపు-కుంకుమ నిధులు అందజేస్తామని సభకు ఎక్కువ మంది మహిళలను తీసుకొచ్చారు. తీరా ఆ సంగతే ప్రస్తావించకపోవడంతో ముఖ్యమంత్రి ప్రసంగం పూర్తవ్వకుండా సభాస్థలి నుంచి చాలా మంది మహిళలు వెనుదిరిగిపోయారు.
- ఖాళీ కుర్చీలతోనే ఎక్కువ సమయం సీఎం కార్యక్రమం సాగింది. కేవలం ముందు వరుసల్లో ఉన్న పార్టీ నేతలు, అధికారులు, మీడియా మిత్రులు సమక్షంలోనే ముఖ్యమంత్రి సమీక్ష కొనసాగింది.
- ముఖ్యమంత్రి పరిపాలనను పొగడ్తలతో ముంచెత్తిన చిన్నారి విద్యార్థిని నిశితకు రూ. 50 వేలు ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆ విద్యార్థిని బ్యాంకు అకౌంట్‌లో ఆ మొత్తాన్ని వేయాల్సిందిగా అధికార యంత్రాంగానికి సూచించారు.
- జిల్లా అధికార యంత్రాంగం మొత్తం ఇచ్ఛాపురంలోనే ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కేంద్రీకృతం చేయడంతో ఆయా వర్గాల్లోఅసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రజలు కూడా ఈ పరిస్థితిపై పెదవి విరుస్తున్నారు.
- సభాస్థలి వద్ద ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన నర్తు నరేంద్రయాదవ్ ఫ్లెక్సీని చింపివేయడంతో స్థానిక పార్టీలో విభేదాలు బహిర్గతమైనట్లు స్పష్టమైంది. ఒకవర్గానికి నరేంద్ర పార్టీలో చేరడంగుర్రుగా ఉన్నసంగతి ఈ విషయంతో మరోసారి తేటతెల్లమైంది.
- కలెక్టర్ ధనంజయరెడ్డి ప్రారంభ ఉపన్యాసం రెండు మూడు నిమిషాలలోనే ముగించారు.
- జిల్లా మంత్రులు, స్థానిక నేతలు ఎవ్వరికీ మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే మాట్లాడారు.
- పలువురు మహిళలు ముఖ్యమంత్రి ప్రసంగాన్ని తీవ్రంగా విసుగు చెంది తమ హావభావాలతో తమ నిరాసక్తతను వ్యక్తం చేశారు.
- ఇక జన్మభూమి ప్రతిజ్ఞ చేసేందుకు ముఖ్యమంత్రి ప్రారంభంలోనే తడబాటుకు గురయ్యారు. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన అంటూ ప్రారంభించి రిపీట్ చేయండి అని అంతలోనే సవరించుకు నవ్యాంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా చేసేందుకు అని తర్వాత కొనసాగించారు.
- ఇద్దరు చిన్నారులతో సభావేదికపై ప్రసంగం చేసేందుకు ఏర్పాట్లు చేశారు.
- ప్రసంగపాఠం అధికారులు బాబును మెప్పించేందుకా అన్నట్టు ముందస్తుగానే స్క్రిప్టును సిద్ధం చేసి తెలుగుదేశం పార్టీని, చంద్రబాబును కీర్తించే ప్రసంగంలా మార్చారు అని బాహాటంగానే విమర్శలు వినిపించాయి.
- ముఖ్యమంత్రి తన ప్రసంగం అనంతరం కొద్ది నిమిషాలు ఎమ్మెల్యే అశోక్‌కు మాట్లాడాలని మైక్ ఇచ్చి సమీక్ష కొనసాగించారు.
- ఈ సమీక్ష సమయానికి దాదాపుగా సగానికి పైగా ప్రజలు వేదిక నుంచి వెళ్లిపోయారు.


ముఖ్యమంత్రి ప్రసంగం జరుగుతుండగా వెనుదిరుగుతున్న మహిళలు


ముఖ్యమంత్రి ప్రసంగం సమయంలో ఖాళీగా ఉన్న కుర్చీలు

ప్రజల కోసం ప్రశ్నిస్తే అరెస్టులా?

- ప్రభుత్వంపై వైఎస్సార్ సీపీ నేత తమ్మినేని సీతారాం ధ్వజం

శ్రీకాకుళం అర్బన్: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2014 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనే అమలు చేయాలని అడుగుతున్న ప్రజలను, ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులను, కార్యకర్తలను హౌస్ అరెస్ట్‌లు చేయడం, పోలీస్‌స్టేషన్‌కు తరలించడం ఎంత వరకూ సమంజసమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు తమ్మినేని సీతారాం ప్రశ్నించారు. నగరంలోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడుతూ ఇచ్ఛాపురంలో చంద్రబాబు పర్యటన ఎమర్జెన్సీని తలపించే రీతిలో ఉందన్నారు. హామీలపై ప్రశ్నించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ఇంటెలిజెన్స్ విభాగాల ద్వారా తెలుసుకున్న ప్రభుత్వం ముందస్తుగా హౌస్ అరెస్ట్‌లు చేయడం దుర్మార్గ చర్యన్నారు. బెంతు ఒడియా నేత రజనీదులాయ్‌ను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం, శ్యాంపురియాను హౌస్ అరెస్ట్ చేయడం ఎంత వరకూ సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటి వరకూ జరిగిన నాలుగు జన్మభూమి కార్యక్రమాల్లో ఎన్ని వినతులు వచ్చాయి, అందులో ఎన్నింటిని పరిష్కరించారని ప్రశ్నించారు. ఆటలు ఆడుకునేందుకు, సీమంతాలు జరుపుకునేందుకా జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కాకుండా జిల్లాలో ఇసుక, మద్యం, ల్యాండ్ మాఫియాలు ఏవిధంగా జరుగుతున్నాయో సమీక్షించేందుకే సీఎం జిల్లా పర్యటనకు వచ్చారని దుయ్యబట్టారు. 2014 ఎన్నికల సమయంలో 602 హామీలను గుప్పించారని, అధికారంలోకి వచ్చాక ఒక్క హామీనైనా అమలు చేశారా అని ప్రశ్నించారు. మత్స్యకారులను ఎస్టీల్లో చేరుస్తామని, వారికి ఎమ్మెల్సీని కేటాయిస్తామని, 50 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ ఇస్తామని చెప్పి మోసగించారని ధ్వజమెత్తారు. సమావేశంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఎన్ని ధనుంజయ్, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి టి.కామేశ్వరి, పార్టీ నేతలు పేడాడ అశోక్, గుడ్ల మల్లేశ్వర రావు తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు తమ్మినేని సీతారాం

సిగకు పన్నెండేళ్లు

పలాస మండలంలోని రెంటికోట గ్రామానికి చెం దిన శివ భక్తుడు పరమానందం పన్నెండేళ్లుగా కటింగ్ చేసుకోలేదు. దీం తో భారీగా జట్టు పెరిగింది. 60 ఏళ్లు దాటినప్పటికీ పింఛన్ రాకపోవడంతో గురువారం రెంటికోటలో జరిగిన జన్మభూమి గ్రామసభలో దరఖాస్తు చేసుకునేందుకు వచ్చాడు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు శివానందం సిగను ఆసక్తిగా తిలకించారు. –కాశీబుగ్గ



విద్యార్థుల కోసం 'ఆదిత్య'



విద్యార్థులతో సినిమా చూసేందుకు వచ్చిన ప్రేమ్‌బాబు

శ్రీకాకుళం రూరల్: భాష్యం స్కూల్లో చదువుతున్న ప్రేమ్‌బాబు నటించిన 'ఆదిత్య' చిత్రాన్ని నగరంలోని పలు థియేటర్లలో గురువారం విద్యార్థుల కోసం ఉచితంగా ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈతరం విద్యార్థులకు దిక్సూచిగా ఉండాలనే ఉద్దేశంతో ఈ సినిమాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రేమ్‌బాబు మాట్లాడుతూ ఓ అనాథ బాలుడు ప్లాస్టిక్‌ను కరిగించి గ్యాస్ కనిపెట్టడమే ఈ చిత్ర కథాంశమన్నారు. ఈ చిత్రానికి పలు అవార్డులు వచ్చాయన్నారు. తల్లిదండ్రుల కోరిక మేరకు కొత్త చిత్రాల్లో నటిస్తూ చదువులో కూడా కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో సన్‌మ్యాక్స్ థియేటర్ ప్రొప్రయిటర్ గోపిబాబు, థియేటర్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

శ్రీకాకుళం రూరల్: మండలంలోని ఖాజీపేట ప్రాథమికోన్నత పాఠశాలలో జన్మభూమి–మా ఊరు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు గురువారం ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గొర్లె మహేశ్వరరావు, సర్పంచ్ ముద్దాడ సుమతి, ఎంపీటీసీ బి.బాబురావు, కార్యదర్శి స్వరూప్, ఉపాధ్యాయులు కనకరాజు, శ్రీగౌరీలు పాల్గొన్నారు.

వెలమ సంఘ కార్యవర్గం ఎంపిక



ఎంపికైన మండల, పట్టణ వెలమ సంఘ కార్యవర్గం

శ్రీకాకుళం రూరల్: నగరంలోని అర్బన్, రూరల్ మండలాలకు సంబంధించి వెలమ సంక్షేమ సంఘం కార్యవర్గం ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. గురువారం కలెక్టరేట్ రోడ్డులోని ఓ కల్యాణ మండపంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. గార మండల సంఘం గౌరవ అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి చక్రధరరావు మాట్లాడుతూ వెలమ సాధికారత కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం రూరల్, అర్బన్ కార్యవర్గ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రూరల్ మండలం వెలమ సంఘం కార్యవర్గ గౌరవ అధ్యక్షునిగా బాణ సింహాచలం, అధ్యక్షునిగా బగ్గు అసిరినాయుడు, ఉపాధ్యక్షులుగా చింతు మోహనరావు, ప్రధాన కార్యదర్శిగా దుంగ అప్పలస్వామి నాయుడు, సహాయ కార్యదర్శిగా పెద్దిన కామేశ్వరరావు, కోశాధికారిగా దుంగ శ్రీధర్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. పట్టణ వెలమ సంఘం అధ్యక్షునిగా కింజరాపు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా మూకళ్ల రామారావు, కార్యదర్శిగా గంజి వాసుదేవరావు, సంయుక్త కార్యదర్శిగా మెండ సింహాచలం, కోశాధికారిగా సాధు వాసుదేవరావులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

బీమాకోరేగాల్ ఘటన బాధాకరం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): మహారాష్ట్రలోని బీమాకోరేగాల్‌లో 200 ఏళ్ల కిందట జరిగిన యుద్ధానికి సంబంధించిన విజయోత్సవ దినాన్ని మహార్ కులస్తులు ప్రతి ఏటా జనవరి 1న విజయోత్సవాన్ని జరుపుకుంటున్నారని, అదే సందర్భంలో సమస్త హిందూ అఘాడి సంఘం కర్రలు, కత్తులు, రాళ్లతో దళితులపై దాడి చేయడాన్ని అమానుషమని బహుజన సమాజ్‌పార్టీ ఖండించింది. ఈ మేరకు గురువారం బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కె.సింహాచలం ప్రకటన విడుదల చేశారు.

మరుగుదొడ్ల ఆవశ్యకతపై అవగాహన



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

శ్రీకాకుళం: స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ప్రిన్సి పాల్ ఎం.బాబ్జీరావు ఆధ్వర్యంలో గురువారం మరుగుదొడ్ల ఆవశ్యకత, ఆరుబయట మల విసర్జన నిర్మూలనపై అవగాహ న ర్యాలీ నిర్వహించారు. కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఉత్తర్వుల మేరకు జన్మభూమి–మా ఊరు మూడో రోజు కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధన కోసం ఈ కార్యక్రమం చేపట్టారు. రామకృష్ణానగర్, హడ్కోకాలనీ, బల గ, శాంతినగర్ కాలనీ, రిమ్స్ ఆస్పత్రి ప్రాంతాల మీదుగా విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆరుబయట మల విసర్జన పరిసరా ల పరిశుభ్రతను దెబ్బతీస్తుందని, తద్వారా ప్రమాదకర వ్యా.దులు వ్యాపించే అవకాశం ఉందన్నారు. ప్రతి కుటుంబానికీ మరుగుదొడ్డి తప్పనిసరిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.లచ్చన్న, ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ ఎన్ఎస్ఎన్ స్వామి, ఎన్‌సీసీ ఆఫీసర్ వై.పోలినాయుడు, ఎన్ఎస్ఎస్ కో–ఆరినేటర్ వై.భాస్కరరావు, ఇతర అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లతోనే పరిశుభ్రత సాధ్యం



ర్యాలీ నిర్వహిస్తున్న రిమ్స్ మెడికోలు

శ్రీకాకుళం పాతబస్టాండ్: మరుగుదొడ్ల నిర్మాణంతోనే పరిసరాల శుభ్రత సాధ్యమవుతుందని రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎ.కృష్ణవేణి అన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గురువారం రిమ్స్ మెడికల్ కళాశాల వైద్యులు, మెడికోలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జనకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి కుటుంబం విధిగా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. ర్యాలీలో రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.సునీల్‌నాయక్, ఆర్ఎంఓ డాక్టర్ బీసీహెచ్ అప్పలనాయుడు, రిమ్స్ ప్రొఫెసర్లు, మెడికోలు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థుల ర్యాలీ



పెదపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

శ్రీకాకుళం రూరల్: మండలంలోని పెదపాడులో సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాల విద్యార్థినులు గురువారం ఇంటింటా మరుగుదొడ్లు నిర్మించాలంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ వై.యశోదలక్ష్మి మాట్లాడుతూ ఆరుబయట మలవిసర్జనకు స్వస్తి చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవీలత, అనూరాధ, కృష్ణవేణి, యశోద, జగదీశ్వరి, సునీత గౌతమి పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జనకు స్వస్తి చెప్పండి

శ్రీకాకుళం రూరల్: బహిరంగ మలవిసర్జనకు స్వస్తి చెప్పి తక్షణమే మరుగుదొడ్లు నిర్మించుకోవాలంటూ ఎంపీడీఓ బి.శైలజ పిలుపునిచ్చారు. గురువారం కళ్లేపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరి గా ఉండాలన్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.15వేలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు జగపతి, ఏఎంసీ మాజీ చైర్మన్ మూకళ్ల శ్రీను, ఎంఈఓ వెంకట్రావు, సివిల్ సప్లయ్ డీటీ వెంకట్రావు పాల్గొన్నారు.

వప్పంగిలో ఎన్ఎస్ఎస్ శిబిరం



పరిసరాలను శుభ్రం చేస్తున్న విద్యార్థినులు

శ్రీకాకుళం రూరల్: మండలంలోని వప్పంగి గ్రామంలో ప్రభుత్వ మహిళా కళాశాల ఆధ్వర్యంలో గురువారం ఎన్ఎస్ఎస్ శిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థినులు ఫ్లెక్సీలు చేతపట్టుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం వప్పంగి హైస్కూల్ ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేసి ఎన్.ఎస్.ఎస్ ఉద్దేశాలపై కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌ఎం.ఆర్.జ్యోతి ఫెడరిక్ వివరించారు. అనంతరం 'బహిరంగ మలవసర్జన' వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ వలంటీర్లు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కుమారి కరుణ, కె.జ్యోతిలక్ష్మి పాల్గొన్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



ప్రథమ బహుమతి సాధించిన ముగ్గు ఇదే

గార: కళింగపట్నంలోని కోకావారి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన ముగ్గుల పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పలువురు అభినందించారు. జన్మభూమి– మా ఊరు కార్యక్రమంలో భాగంగా వేసిన ఈ ముగ్గుల పోటీల్లో హెచ్ఈసీ గ్రూపు విద్యార్థిని ఝాన్సీ ప్రథమ బహుమతి సాధించగా, వ్యాసరచన పోటీల్లో పి.పార్వతి విజేతగా నిలిచింది. వీరిని ప్రిన్సిపాల్ మైలపల్లి సాంబమూర్తి, లెక్చరర్లు అభినందించారు.

పశు వైద్యసేవలు బంద్

- జన్మభూమి–మా ఊరు గ్రామసభలే కారణం!



మూతపడిన అరసవల్లి పశువైద్యశాల



వైద్యులు రాకపోవడంతో సేదతీరుతున్న రైతులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు, వాటిని పరిష్కరించేందుకు జన్మభూమి–మా ఊరు కార్యక్రమం చేపడుతున్నామని టీడీపీ ప్రభుత్వం ఊకదంపుడు ప్రచారం చేస్తోంది. అయితే ఈ కార్యక్రమాలతో ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్నో రకాల సేవలు, విద్య, వైద్యం వంటివి సకాలంలో అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గురువారం అరసవల్లిలో పశువైద్యశాలకు తాళాలు వేయడంతో అక్కడకి పశువులు తీసుకొచ్చిన వారు నిరుత్సాహపడ్డారు. పశువైద్యులు వస్తారనే ఎంతో ఆశగా చూసి చూసి అక్కడే సేదతీరారు. ఇలాంటి దుస్థితి ఈ ఒక్క శాఖలోనే కాదు దాదాపుగా అన్ని ప్రభుత్వ సేవల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఇటువంటి కార్యక్రమాలు చేపట్టేటప్పుడు, వైద్యం, విద్య, సంక్షేమ కార్యాలయాలకు వెసులుబాటు కల్పిస్తే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు.

What can you say about their slope?



యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల


CO-ORDINATE GEOMETRY

Section Formula


The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A (x_1, y_1) and B (x_2, y_2) internally in the ratio $m_1 : m_2$ are:

$$\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2+x_1}{k+1}, \frac{ky_2+y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points $A(x_1, y_1)$ and $B(x_2, y_2)$ are: $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and $C(x_3, y_3)$ are $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.



- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A (x_1, y_1), B (x_2, y_2) and C (x_3, y_3) is the numerical value of expression $=\frac{1}{2}|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)|$
- Area of ΔAOB with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and O (0, 0) is the numerical value of the expression $=\frac{1}{2}|x_1y_2-x_2y_1|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $=\frac{1}{2}|ab|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD



Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC = $\sqrt{s(s-a)(s-b)(s-c)}$ where $s=\frac{a+b+c}{2}$

Slope:

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points (x_1, y_1) and (x_2, y_2) is $m=\frac{y_2-y_1}{x_2-x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

Model Problems

1. Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

Sol: Given points (–1, 7), (4, –3)
given ratio 2 : 3 = $m_1 : m_2$
Let P(x, y) be the required point
Using the section formula

$$P(x, y) = \left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

$$\Rightarrow \left(\frac{2(4)+3(-1)}{2+3}, \frac{2(-3)+3(7)}{2+3}\right)$$

$$\Rightarrow \left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right) \Rightarrow \left(\frac{5}{5}, \frac{15}{5}\right) \Rightarrow (1,3)$$

2. If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP=\frac{3}{7}AB$, P lies on the segment AB.

A. We have $AP=\frac{3}{7}AB \Rightarrow \frac{AP}{AB}=\frac{3}{7}$

$\frac{AP}{AP+PB}=\frac{3}{7}$ (∵ AB= AP+AB)

7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB

$\Rightarrow 4AP = 3PB \Rightarrow \frac{AP}{PB}=\frac{3}{4}$

So P divides AB in the ratio = 3 : 4
A= (–2, –2); B = (2, –4)
∴ Coordinates of P are

$$\left(\frac{3(2)+4(-2)}{3+4}, \frac{3(-4)+4(-2)}{3+4}\right)$$

$$P(x,y)=\left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right) \Rightarrow \left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

3. If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

A. Midpoint of the line segment joining A (x_1, y_1), B (x_2, y_2) is $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore (5,-2)=\left(\frac{\frac{x}{2}+x+1}{2}, \frac{\frac{y+1}{2}+y-3}{2}\right)$$

$$\Rightarrow \frac{\frac{x}{2}+x+1}{2}=5 \Rightarrow \frac{x+2x+2}{4}=5$$



⇒ 3x+2 = 20 ⇒ x = 6

$$\frac{\frac{y+1}{2}+y-3}{2}=-2 \Rightarrow \frac{y+1+2y-6}{4}=-2$$

⇒ 3y–5 = –8 ⇒ 3y = –8+5 ⇒ y = –1.

4. The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

A. Centroid of (x_1, y_1), (x_2, y_2) and (x_3, y_3) = $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

i.e. $(0,0)=\left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right)$

$(0,0)=\left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right) \Rightarrow \frac{5+x}{3}=0 \Rightarrow x=-5$

$\frac{y+1}{3}=0 \Rightarrow y=-1$ ∴ (x, y) = (–5, –1)

5. If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

A. We know that diagonals of parallelogram bisect each other.
Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)
So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

i.e. $\left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$

$\Rightarrow \left(\frac{15}{2}, \frac{5}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{5}{2}\right) \Rightarrow \frac{8+p}{2}=\frac{15}{2}$

⇒ p = 15 – 8 = 7 ∴ p = 7

7. Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

A. Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)
slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{(1.3)-(-3.7)}{-2.4-(-1.4)}$$

$$=\frac{1.3+3.7}{-2.4+1.4}=-5$$

8. Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

A. Slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{-2-8}{(-2)-(-2)}=\frac{-10}{0}=$$

underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

6. Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

A. Area of triangle

$$=\frac{1}{2}|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)|$$

$$=\frac{1}{2}|0(0-2)+3(2-0)+0(0-0)|$$

$=\frac{1}{2}|6|$ = 3 sq.units

Note: Area of the triangle whose vertices are(0,0), (x_1,y_1), (x_2,y_2) is:

$$=\frac{1}{2}|x_1y_2-x_2y_1|$$

9. If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

A. The coordinates of the centroid G of ΔABC

$$\left(\frac{(-1)+0+(-5)}{3}, \frac{3+4+2}{3}\right)=(-2,3)$$

Since G lies on the median x–2y + k = 0,
⇒ Coordinates of G satisfy its equation
∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

10. Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

A. Given points P (2, 5) and Q (x, 3)
Slope of $\overline{PQ}$ is 2

i.e. $2=\frac{y_2-y_1}{x_2-x_1} \Rightarrow 2=\frac{3-5}{x-2} \Rightarrow 2=\frac{-2}{x-2}$

⇒ – 2 = 2(x–2) ⇒2x = 2 ⇒ x = 1.

11. The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

A. Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)
Let the coordinates of other end be B (x, y) since C is the mid point of AB.

∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$$\therefore \left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)=(1,-3) \Rightarrow \frac{x+4}{2}=1$$

$$\Rightarrow \frac{x+4}{2}=1 \Rightarrow x+4=2 \Rightarrow x=-2$$

$$\Rightarrow \frac{y-1}{2}=-3 \Rightarrow y=-5$$

∴Other end point of daimeter is (–2, –5)

శ్రీకాకుళం | శుక్రవారం | జనవరి | 5 | 2018 సాక్షి

‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్
స్కూల్ అసిస్టెంట్,
బయోసైన్స్, జెడ్‌పీహెచ్‌ఎస్.

డీఎస్సీ
బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Triploblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
1) అనెలిడ 2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్ 4) ఆర్థ్రోపొడ

2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ 3) అనెలిడ 4) పొరిఫెర

3. ద్విపార్శ్వ సౌష్టవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
1) గుండ్రటి పురుగులు 2) బద్దె పురుగులు 3) వానపాములు 4) కీటకాలు

4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
1) హెకెల్ 2) విట్టేకర్ 3) కోప్‌లాండ్ 4) లిన్నియస్

5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా 3) ఫంజి 4) మొనీరా

6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
1) ఫంజి 2) మొనీరా 3) ప్రొటిస్టా 4) ప్లాంటే

7. ‘ద్వినామీకరణం’లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
1) ప్రజాతి 2) జాతి 3) ఉపజాతి 4) కుటుంబం

8. ‘జాతి’ అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
1) లిన్నియస్ 2) హెకెల్ 3) జాన్‌రే 4) హుకర్

9. పరాశరుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
1) ఆయుర్వేద గుణం 2) పుష్ప లక్షణం 3) ఆవాసం 4) ఏదీకాదు

10. వర్గీకరణ అంతస్తులో పెద్దది ఏది?
1) రాజ్యం 2) వర్గం 3) కుటుంబం 4) రంగం

11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
1) ప్రొటిస్టా 2) ఫంజి 3) మొనీరా 4) ప్లాంటే

12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) మొనీరా 3) మెటాఫైటా 4) మెటాజోవా

13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
1) మొనీరా 2) ప్రొటిస్టా 3) ఫంజి 4) ఎనిమేలియా

14. ఫంజి రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) అన్నీ బహుకణ జీవులు
2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
4) పైవన్నీ సరైనవే

15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
1) మొలస్కా 2) ఆర్థ్రోపొడ 3) అనెలిడ 4) పొరిఫెరా

16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
1) ఇఖైనోడర్మట 2) మొలస్కా 3) అనెలిడ 4) ఆర్థ్రోపొడ

17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
1) అనెలిడ 2) మొలస్కా 3) ఆర్థ్రోపొడ 4) ఇఖైనోడర్మట

18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
1) అనెలిడ 2) ఇఖైనోడర్మట 3) మొలస్కా 4) ఆర్థ్రోపొడ

19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి 3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి

20. ‘ద్వినామీకరణం’ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
1) 1856 2) 1758 3) 1859 4) 1885

21. పట్టుపరుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
1) లూయిస్ పాశ్చర్
2) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
3) ఆచార్య మహేశ్వరి
4) టి.ఎస్. వెంకట్రామన్

22. ‘ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ షుగర్‌కేన్ రీసెర్చ్’ అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
1) నాగ్‌పూర్ 2) పుణె 3) లక్నో 4) కటక్

23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్ 3) విలియమ్ హార్వే 4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
1) జంతు భౌగోళిక శాస్త్రం 2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం 3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ

25. ‘ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ’ అని ఎవరిని పేర్కొంటారు?
1) వెంకట్రామన్ 2) స్వామినాథన్ 3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ

26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
1) ధనుర్వాతం 2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు 4) టైఫాయిడ్

27. **MMR (Measles, Mumps, and Rubella)** వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
1) బాక్టీరియల్ 2) వైరల్ 3) 1, 2 4) ఫంగల్

28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
ఎ) మలేరియా బి) బోదకాలు సి) డెంగ్యూ డి) మెదడువాపు
1) ఎ, బి 2) ఎ, సి, డి 3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
1) అతి శీతల 2) అతి ఉష్ణ 3) సాధారణ 4) 1, 2

30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
1) కలరా బాక్టీరియా 2) క్షయ బాక్టీరియా 3) అల్సర్ బాక్టీరియా 4) ప్లేగు బాక్టీరియా

31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
1) విల్కిన్‌సన్, మేయర్ 2) ఫ్లోరి, చైన్ 3) హార్వే, ఫలాడే 4) మాల్ఫిజీ, హార్వే

32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం 2) శరీర ధర్మ శాస్త్రం 3) అణుజీవ శాస్త్రం 4) జీవరసాయన శాస్త్రం

33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute)
3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
4) IARI, IISR

34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
ఎ) NIN(National Institute of Nutrition)
బి) NIO(National Institute of Oceanography)
సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
డి) NIV(National Institute of Virology)
1) ఎ, డి 2) బి, సి 3) బి, డి 4) ఎ, సి

35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
1) కుటుంబం 2) ప్రజాతి 3) జాతి 4) తరగతి

36. కింది వాటిలో ‘జాతి’కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
2) గతిశీలమైంది 3) స్థిరమైంది
4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం

37. జతపరచండి.
శాస్త్రవేత్త
a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్
c) ఎల్లాప్రగడ సుబ్బారావు
d) జోనస్ సాల్క్
ఆవిష్కరణ
i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్
iii) పోలియో వ్యాక్సిన్
iv) మశూచి వ్యాక్సిన్
1) a-ii, b-iii, c-iv, d-i
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

38. కేంద్రకాన్ని ‘సైటో బ్లాస్ట్’ అంటారని ఊహించిన వారెవరు?
1) రాబర్ట్ బ్రౌన్ 2) ష్లీడన్ 3) గాల్జీ 4) అరిస్టాటిల్

39. ‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?
1) నెమేమియా గ్రూ 2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్ 4) స్టీఫెన్ హేల్స్

40. జతపరచండి.
శాస్త్రవేత్త
a) సర్ రొనాల్డ్ రాస్
b) వాట్సన్, క్రిక్
c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
d) హరగోవింద్ ఖొరానా
నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
i) 1902 ii) 1968
iii) 1945 iv) 1962
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

41. జతపరచండి.
శాస్త్రవేత్త
a) డార్విన్
b) చార్లెస్ లయెల్ c) మాల్థస్
d) రుడాల్ఫ్ విర్చోవ్
గ్రంథం
i) అమ్నిస్ సెల్యూలా డే సెల్యులే
ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్
iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ
iv) ఆన్ ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-ii, b-iii, c-iv, d-i
4) a-iii, b-ii, c-i, d-iv

42. జోనాస్ సాల్క్, అల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
1) కేన్సర్ 2) టైఫాయిడ్ 3) పోలియో 4) డెంగ్యూ

43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదిలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
1) ఇంధనాలు 2) ఎముకలు 3) పాదముద్రలు 4) శిలాజాలు

44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
1) పంచానన్ మహేశ్వరి
2) టి.ఎస్. వెంకట్రామన్
3) బీర్బల్ సహానీ
4) ఎం.ఎస్. స్వామినాథన్

45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
1) రుడాల్ఫ్ విర్చోవ్
2) థియొడర్ ష్వాన్
3) లివెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్

46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం **HCl** లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
1) ప్రొటిస్టా 2) మొనీరా 3) ప్లాంటె 4) ఫంజి

47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
1) మమ్మేలియా 2) ఆర్థ్రోపొడ 3) ప్రోటోజోవా 4) నెమటోడ

48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
1) సర్ రోనాల్డ్ రాస్
2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్
4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

49. ‘మున్‌జెల్లి’ ఏ వర్గానికి చెందింది? *(DSC- 2004)*
1) పొరిఫెర 2) టినోఫొర 3) ఇఖైనోడర్మట 4) నెమటోడ

50. ‘స్లైమ్‌మోల్డ్స్’ ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా 3) ఫంజి 4) మొనీరా

సమాధానాలు

1) 3	2) 3	3) 2	4) 3	5) 3
6) 3	7) 1	8) 3	9) 2	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 3
16) 4	17) 3	18) 2	19) 1	20) 2
21) 1	22) 3	23) 1	24) 1	25) 3
26) 4	27) 3	28) 4	29) 4	30) 3
31) 2	32) 2	33) 3	34) 4	35) 3
36) 3	37) 2	38) 2	39) 1	40) 1
41) 3	42) 3	43) 4	44) 1	45) 2
46) 2	47) 2	48) 3	49) 2	50) 3

నాన్నా చెప్పవా

నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?



నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.

నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు (H_2o)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదా ర్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.

పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండ టం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.


అంకెలు కలపండి రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



→ నుండి లోపలికి వెళ్లి → నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

మీకు తెలుసా?

సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?




ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు–వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌర మండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అన్పిస్తుంది కదూ? అయినా ఇది నిజం.


సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడిలోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహంలోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్ట్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



పూరించండి






పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

లెక్కల్లో పిడుగులు

- సాక్షి మ్యాథ్స్‌-బీ స్టేట్ లెవల్ ఫైనల్స్ పరీక్షకు జిల్లా నుంచి నలుగురు ఎంపిక
- ట్వింకిల్ కిడ్స్ నుంచి ముగ్గురు, శార్వాణీ నుంచి ఒకరు
- రేపు హైదరాబాద్‌లో ఫైనల్ పోటీలు



శ్రీకాకుళం న్యూకాలనీ/శ్రీకాకుళం(పీఎన్‌కాలనీ):

ప్రతిష్టాత్మక సాక్షి మ్యాథ్స్‌-బీ స్టేట్ లెవన్ ఫైనల్స్ పరీక్షకు నలుగురు సిక్కోలు చిన్నారులు ఎంపికయ్యారు. శ్రీకాకుళంలోని శార్వాణీ పాఠశాలకు చెందిన వెలమల లోహిత్(9వ తరగతి), శ్రీకాకుళంలోని ట్వింకిల్ కిడ్స్ పాఠశాలకు చెందిన బోడపాటి స్మ్రితిదత్త(3వ తరగతి), కూన రిత్విక్‌నాయుడు(2వ తరగతి), బొడ్డేపల్లి జెనితా(2వ తరగతి) ఎంపికైనవారిలో ఉన్నారు. ఈ నెల 6వ తేదీన హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్, ఒమెగా హాస్పిటల్ సమీపంలో రవినారాయణరెడ్డి ఆడిటోరియం వేదికగా జరగనున్న సాక్షి మ్యాథ్స్‌-బీ రాష్ట్రస్థాయి ఫైనల్స్ పరీక్షకు వీరు హాజరుకానున్నారు. ఈ పరీక్ష కోసం శుక్రవారం మధ్యాహ్నం ఇక్కడ నుంచి పయనమై వెళ్లనున్నారు.

సెమీస్‌లో సత్తాచాటుతూ...

ఇదిలా ఉండగా గత ఏడాది నవంబర్ 6వ తేదీన శ్రీకాకుళంలో జరిగిన జిల్లాస్థాయి సాక్షి మ్యాథ్స్‌-బీ ప్రాథమిక పరీక్షలో వీరు నలుగురు అర్హత సాధించారు. దీంతో సెమీస్‌పోరుకు ఎంపికయ్యారు. డిసెంబర్ 5వ తేదీన శ్రీకాకుళంలో జరిగిన సెమీఫైనల్స్ పోటీల్లోను రాణించడంతో స్టేట్ లెవల్ ఫైనల్స్ పరీక్షకు ఎంపికయ్యారు. వీరు స్టేట్ లెవల్ ఫైనల్స్ పరీక్షకు ఎంపికైనట్టు శ్రీకాకుళం సాక్షి యూనిట్‌తో పాటు ఆయా పాఠశాలలకు సమాచారం అందింది. విద్యార్థుల ఎంపిక పట్ల ట్వింకిల్ కిడ్స్ పాఠశాల కరస్పాండెంట్ దానేటి రాధా శ్రీధర్, ప్రిన్సిపాల్ సీహెచ్ మహాలక్ష్మి, ఇన్‌చార్జ్‌లు పి.మంజువాణి, వివి రమణమ్మ, అలాగే శార్వాణీ విద్యాలయ పాఠశాల అధినేత అందవరపు సూరిబాబు, కరస్పాండెంట్ అందవరపు ఆంజనేయులు, ప్రిన్సిపాల్ కె.రేఖ, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తంచేశారు.



తల్లులతో ట్వింకిల్ కిడ్స్ విద్యార్థులు



శార్వాణీ విద్యాలయ కరస్పాండెంట్ ఆంజనేయులు, ప్రిన్సిపాల్ రేఖతో వెలమల లోహిత్

తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే...

తల్లిదండ్రుల ప్రోత్సాహం, పాఠశాలలో టీచర్ల చొరవతో 'సాక్షి మాథ్స్‌-బీ' స్టేట్ ఫైనల్స్ పరీక్షకు ఎంపికైనట్టు వెలమల లోహిత్(9వ తరగతి) చెబుతున్నాడు. ఫైనల్స్‌లో విజయం సాధించగలననే నమ్మకం ఉందన్నాడు. పరీక్ష కోసం రోజుకు 8గంటలు కేటాయిస్తున్నానని..., మిగిలిన సమయం రోజువారీ క్లాసుల కోసం వినియోగిస్తున్నట్టు తెలిపాడు. ఇండియన్ ఆర్మీలో చేరాలని ఏకైక లక్ష్యంతో ఉన్నానన్నాడు. లోహిత్ శ్రీకాకుళం సింహద్వారం సమీపంలోని వెంకటాపురానికి చెందిన విద్యార్థి. ఇతని తల్లిదండ్రులు వెలమల నారాయణరావు, గీత.

కష్టపడి చదివా

మా స్కూల్ ప్రిన్సిపాల్, మా తల్లిదండ్రులు శివదత్త్, మధుమనోచిత్రల ప్రోత్సాహంతోనే 'సాక్షి' మ్యాథ్స్‌-బీకి ఎంపికయ్యానని బోడపాటి స్మ్రితిదత్త(3వ తరగతి) తెలిపింది. స్కూల్‌లో ప్రత్యేకంగా రోజుకు రెండు గంటల పాటు ప్రాక్టీస్ చేయించేవారన్నారు. అనంతరం ఇంటికి వెళ్లాక ఓ గంటపాటు మా అమ్మ చెప్పేది. స్టేట్ లెవన్ ఫైనల్‌కు ఎంపిక కావడంలో నా కృషితో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం చాలా ఉంది.

ఫైనల్‌లో విజయం సాధిస్తా

సెమీ ఫైనల్ పరీక్షకు ముందు 15 రోజులు స్కూల్లో సెలవులు. అయినా ఎంజాయ్ చేయకుండా కష్టపడి చదివా. దీంతో ఫైనల్‌కి చేరానని కూన రిత్విక్‌నాయుడు(2వ తరగతి), అన్నాడు. అంతేకాకుండా హైదారాబాద్‌లో జరిగే ఫైనల్స్‌లోను విజయం సాధిస్తాననే నమ్మకం ఉంది. మా స్కూల్ పేరు, జిల్లా పేరు, మా అమ్మనాన్న పేరు నిలబెడతా.

ఇంటిలో తర్ఫీదు పొందా

అమ్మనాన్నల ప్రోత్సాహంతోనే సాక్షి మ్యాథ్స్‌-బీ ఫైనల్‌కు చేరానని బొడ్డేపల్లి జెనితా(2వ తరగతి) తెలిపింది. మా అమ్మ తులసీబాయ్, నాన్న దామోదర్ ప్రోత్సాహంతోనే మ్యాథ్స్‌-బీకి ఎంపికయ్యా. కంప్యూటర్ మీద వచ్చే ప్రశ్నలకు ఎలా ఎంపిక చేసుకోవాలో ఇంటిలో తర్ఫీదు పొందా. ఫైనల్‌లో విజయం సాధిస్తాననే నమ్మకం ఉంది.

చెంబుకు శవయాత్ర

- పోతయ్యవలసలో వినూత్న కార్యక్రమం



చెంబుకు శవయాత్ర నిర్వహిస్తున్న అధికారులు

నరసన్నపేట: మండలంలో మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రజలకు చైతన్యం కల్పించేందుకు తహసీల్దార్ జల్లేపల్లి రామారావు నేతృత్వంలో అధికారులు అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిలో భాగంగా రావులవలస గ్రామంలో బుధవారం మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరుతూ అధికారులు ప్రజలకు నమస్కారాలు చేశారు. అలాగే గురువారం పోతయ్యవలసలో చెంబుకు శవ యాత్ర నిర్వహించారు. ఒక పాడి కట్టి దానిపై చెంబు పెట్టి గ్రామంలో ఉన్న అన్ని వీధులను కలియతిరుగుతూ శవయాత్ర చేశారు. స్వయంగా తహసీల్దార్ పాడి పట్టుకొన్నారు. ఈ రోజు నుంచి మల విసర్జనకు చెంబు పట్టుకొని ఆరుబయటకు వెళ్లవద్దని ప్రజలను కోరారు. ఆరుబయట మలవిసర్జనను నిరోదిద్దాం.. ఆత్మగౌరవాన్ని కాపాడుతుందామని అధికారులు నినాదాలు చేస్తూ ఊరేగింపు చేపట్టారు. వినూత్నంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ఆకట్టుకుంది. గ్రామస్తులు కూడా ముందుకు వచ్చి ఆరుబయట మల విసర్జన చేయమని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాది ఎంపీటీసీ సభ్యుడు కనపల శేఖరరావు, వ్యవసాయాధికారి వి.శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హేమలత, ఉపాధి ఏపీఓ రవికుమార్, ఏపీఎం మల్లేశ్వరరావు, మాకివలస వైద్యాధికారి బి.అప్పలనాయుడు, నరసన్నపేట ఎంపీటీసీలు వెంకటరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి యోగా తరగతులకు లింగాలవలస విద్యార్థులు



జాతీయ స్థాయి యోగా తరగతులకు ఎంపికైన విద్యార్థులు

టెక్కలి: గుజరాత్ రాష్ట్రంలోని రాజ్‌కోటలో ఈ నెల 6 నుంచి 13వ తేదీ వరకు జరగబోయే జాతీయ స్థాయి యోగా తరగతులకు టెక్కలి మండలం లింగాలవలస జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయురాలు ఎం.అనురాధ, పీఈటీ బి.నారాయణరావు గురువారం తెలిపారు. పాఠశాలకు చెందిన ఎ.తరుణ్, ఆర్.లిఖిత, ఎ.కరుణ ఎంపికైనట్టు వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులను గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

క్రీడా సంబరం

- నేటి నుంచి 37వ ఏపీ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు
- సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆర్ట్స్ కళాశాల మైదానం
- నగరానికి చేరుకున్న వివిధ జిల్లాల క్రీడాకారులు



సిద్ధమైన రన్నింగ్‌ట్రాక్



తుది మెరుగులు దిద్దుతున్న సిబ్బంది

శ్రీకాకుళం న్యూకాలనీ:

రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ పోరుకు సర్వం సిద్ధమైంది. కింజరాపు ఎర్రన్నాయుడు మెమోరియల్ పేరిట నిర్వహిస్తున్న 37వ ఏపీ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. శ్రీకాకుళం జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్, వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాప్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ పోటీలను ప్రతిష్టాత్మకంగా భావించి ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం నుంచి అథ్లెటిక్స్ ఈవెంట్స్ ప్రారంభమవుతాయి. అయితే మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా మంత్రులు కె.అచ్చెన్నాయుడు, కె.కళావెంకట్రావు, ప్రజాప్రతినిధులు, శాప్, జిల్లా అధికారులు, రాష్ట్ర సంఘ ముఖ్యనాయకులు హాజరుకానున్నారు.


తుది మెరుగులతో ముస్తాబు

పోటీలకు ఆతిథ్యమిస్తున్న శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల(ఆర్ట్స్) కళాశాల మైదానాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబుచేశారు. 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్‌తో పాటు ఇతర ఈవెంట్స్ నిర్వహణకు అనువుగా తీర్చిదిద్దారు. మార్కింగ్‌లు చేసి రెడీ చేశారు. మైదానంలో జెండాలను అమర్చారు. ప్రధాన వేదికతో పాటు భారీస్థాయిలో శామియానాను అమర్చారు. వే ఫౌండేషన్ సీఈఓ గుంటా స్వామి పర్యవేక్షణలో డీఎస్‌డీఓ బి.శ్రీనివాస్‌కుమార్, మాస్టర్స్ అథ్లెటిక్స్ సంఘ ప్రతినిధులు సమీక్షించారు.

జిల్లాకు చేరుకున్న మాస్టర్స్ అథ్లెట్స్

వివిధ జిల్లాల క్రీడాకారులు శ్రీకాకుళం నగరానికి చేరుకున్నారు. వీరికి మైదానం సమీపంలో వసతి కల్పించారు. 35 ఏళ్ల నుంచి మొదలుకొని 90 ఏళ్ల వయో విభాగం వరకు పురుషులకు, మహిళలకు జరగనున్న ఈ పోటీల్లో సుమారు 1000 మంది హాజరుకానున్నారు. ఇందులో 300 మంది వరకు మహిళలు ఉన్నారు. టెక్నికల్ అఫీషియల్స్‌గా మరో 60 మంది, అథ్లెటిక్స్ కోచ్‌లు, జిల్లా సంఘ ప్రతినిధులు, పీఈటీలు, వలంటీర్లు ఇలా మొత్తం 1200 మంది హాజరవుతున్నట్టు కమిటీ ప్రతినిధులు తెలిపారు. 12 ఏజ్ కేటగిరీల్లో 20 అథ్లెటిక్స్‌లో పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు 14 కమిటీలను నియమించారు.

అన్ని చర్యలు తీసుకున్నాం



స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్ కోసం హాజరయ్యే వెటరన్ క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని చర్యలు తీసుకున్నాం. మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పనకు జాగ్రత్తలు తీసుకున్నాం.

– గంటా స్వామి, మీట్ కన్వీనర్, వే ఫౌండేషన్ ఫౌండర్ సీఈఓ

జిల్లాలో ఇదే తొలిసారి



శ్రీకాకుళం జిల్లాలో రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు జరుగుతుండటం ఇదే తొలిసారి. ఈ పోటీల కోసం గంటా స్వామి అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. సుమారు 1000 మంది క్రీడాకారులు వస్తున్నారు. ఎక్కడా ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

– ఎం.డి.కాసింఖాన్, ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు

ఆశీర్వచనం



కర్రేవాండ్లపల్లెలో వేదపండితుల ఆశీర్వచనాలు

• అల్లాహ్..



ముస్లిం మత పెద్దలతో ప్రార్థన

• దీవెనలు



జగనన్నకు ఆశీర్వచనాలు

కొండంత భరోసా



కొత్తపల్లెలో నవరత్నాలను వివరిస్తూ..

హాయ్ అన్నా



అన్నతో కరచాలనం చేయాలని..



ఆరోగ్యం జాగ్రత్త : తాతతో మనవడు



ఏమైందమ్మా : కష్టాలు తెలుసుకుంటూ..



నేనున్నా : ఆప్యాయంగా పలకరిస్తూ..



అధైర్యపడొద్దు : పెద్దూరులో ఓదార్పు



అవ్వా..! పింఛనొస్తోందా? : ఊటుపల్లె వద్ద..



ఆత్మీయ స్పర్శ: ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ..

నవ వసంతం



అనుబంధం
కర్రేవాండ్లపల్లె సమీపంలో
జగనన్నతో చెల్లెమ్మలు

ప్రజా సంకల్పం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం పెద్దూరులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అభిమానులు

బిడ్డల చదువు గురించి చీకూచింతా అక్కర్లేదు.. చదువు భారం నాదే..
చెల్లెమ్మ ముఖంలో సంతోషం

బియ్యం గింజలకూ చాలని పింఛను మొత్తాన్ని పెంచి వృద్ధాప్యంలో ఆసరా ఇస్తా.
మనుమడి మాటతో అవ్వ గుండెలో ఆనందం

ఖరీఫ్ వస్తుందంటే సాగు పెట్టుబడికి రుణమెవరిస్తారని బెంగ పడక్కర్లేదు.. ముందుగానే ఇందుకవసరమైన సొమ్ము చెల్లిస్తాం..
జననేత హామీతో అన్నదాత మోమున దరహాసం

కంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీం రద్దు చేస్తాం. ఉద్యోగ విరమణ తర్వాత ధైర్యంగా బతకవచ్చు.. *ఉద్యోగులందరిలో చిగురించిన కొత్త ఆశ*

చిత్తూరులో సహకార పాలడెయిరీని అధికారంలోకి రాగానే తెరిపిస్తాం *పాడిరైతుల్లో..సంస్థ కార్మికుల బతుకుల్లో పాలు పొంగించే కబురు*

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో అన్ని వర్గాలూ తమ గోడును వెళ్లబోసుకుంటున్నాయి. వారందర్నీ ఊరడిస్తూ జగనన్న చెబుతున్న మాటలు ఆశలు నింపుతున్నాయి. ఆనందాన్ని పంచుతున్నాయి. పాదయాత్ర గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో కొనసాగింది.

• నీవెంటే



పెద్దూరులో జననేతతో కలసి నడుస్తున్న ముస్లిం

• కోలాహలం



పుంగనూరు నియోజకవర్గం కర్రేవాండ్లపల్లెలో 'సంకల్పానికి' ఆత్మీయ స్వాగతం

దివ్యమైన ఊరట



దివ్యాంగుడికి భరోసా ఇస్తున్న జననేత


Praja Sankalpa Yaatra

హెల్త్ కార్డు చెల్లడంలేదన్నా..



'అయ్యా..! నా భర్త రఘు, నేను కలికిరి టమాట మార్కెట్‌లో దినసరి కూలీలుగా పనిచేస్తున్నాం. మాకు ముగ్గురు కుమార్తెలు. ఆఖరి బిడ్డ సంధ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ అనారోగ్యానికి గురైంది. చెన్నైకి తీసుకెళ్లాం. లివర్ సంబంధిత వ్యాధి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. బతికున్నంత కాలం మందులు వాడాలని చెప్పారు. ఇప్పటికే నాలుగు లక్షల దాకా అప్పుచేసి ఖర్చుచేశాం. ఎన్టీఆర్ హెల్త్ కార్డు ఉన్నా చెల్లకుండా పోయింది' అంటూ కలికిరి మాదిగపల్లెకు చెందిన నిర్మల జగన్‌మోహన్ రెడ్డి ఎదుట కన్నీళ్లు పెట్టారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తానే అన్ని ఆపరేషన్లు ఆరోగ్యశ్రీకి వర్తించేలా చూస్తామని జననేత హామీ ఇచ్చారు. – పలమనేరు

మేము సైతం..



సంకల్పయాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది. మహానేత కుటుంబంపై ఉన్న అభిమానం పలువురిని జగనన్న వెంట నడిపిస్తోంది. పుంగనూరు మున్సిపల్ కౌన్సిలర్ ఎస్ఎం నయాజ్ తన బుల్లెట్ వాహనానికి వైఎస్సార్‌సీపీ జెండా కట్టుకుని యాత్రలో పాల్గొంటున్నారు. జిల్లాలోకి పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి జననేత వెంటే ఉంటున్నట్టు ఆయన పేర్కొన్నారు. – పలమనేరు

సంకల్ప దారిలో..




ప్రజాసంకల్పయాత్ర దారిపొడవునా వైఎస్సార్‌సీపీ పతాకాలు రెపరెపలాడాయి. సదుం మండల సరిహద్దు నుంచి కిలోమీటరు పొడవున మహిళలు పార్టీ పతాకాలతో రోడ్డుకిరువైపులా నడిచిరావడం కన్పించింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సదుం మండల సరిహద్దులోకి రాగానే పెద్దసంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు జననేతకు ఘన స్వాగతం పలికారు. – బి.కొత్తకోట

ఎలా బతికేదయ్యా?

తిరుమల, తిరుపతి దేవస్థానాల్లో తాత్కాలిక, అవుట్ సోర్సింగ్ పద్ధతిన వందలాది మంది సంభావన ఉద్యోగులు దినసరి వేతనాలతో పనిచేస్తున్నారు. 25 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం నెలకు రూ.10 వేలు ఇస్తున్నారు. కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఉద్యోగ భద్రత లేదు. మాకు న్యాయం జరిగేలా చూడాలి' అంటూ పలువురు అర్చకులు ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి సమీపంలో పాదయాత్రగా వస్తున్న జననేతతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. – పలమనేరు

'గుండె'నిండా ప్రేమతో..





'రైతు కుటుంబంలో పుట్టా. నేల తల్లినే నమ్ముకున్నా. వర్షాలు లేక పంటలు పండలేదు. తీవ్ర అవస్థలు పడ్డాం. అలాంటి సమయంలోనే నా గుండెకు జబ్బు చేసింది. లక్షల రూపాయలు పెట్టి వైద్యం చేయించుకునే స్తోమత లేక ప్రాణంపై ఆశలు వదులుకున్నా. మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ కొండంత అండనిచ్చింది. ఒక్క పైసా ఖర్చుకాకుండానే ప్రాణాలు నిలబెట్టింది. రాజన్న బిడ్డ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రగా వస్తున్నాడని తెలిసి ఆయన అభిమానులకు దాహం తీర్చాలని అనుకున్నా. 2009 వాటర్ బాటిళ్లను నా భార్య అమరావతితో కలిసి పంపిణీ చేస్తున్నా'నని కురబలకోట మండలం కొత్తపల్లెకి చెందిన రవీంద్రారెడ్డి తెలిపారు. – తిరుపతి మంగళం